తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : గద్దం నాగరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
శుక్రవారం
13 సెప్టెంబర్ 2024
సంపుటి : 02
సంచిక : 94
పేజీలు : 12
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna



## సీతారాం ఏచూరి ఇక లేరు..

నింగికేగిన మరో రాజకీయ ధృవతార
సిపిఎం దిగ్గజనేత సీతారాం ఏచూరీ కన్నుమూత
ఊపిరితిత్తుల ఇన్‌ఫెక్షన్‌తో ఎయిమ్స్‌లో కన్నుమూత
సంతాపం ప్రకటించిన సిపిఎం పొలిట్ బ్యూరో
పలువురు ప్రముఖుల సంతాపం...

న్యూఢిల్లీ,
మాటల్లో మెతకదనం..భావంలో తీవ్రత..మృదు స్వభావం ఆయన సొంతం. మెతకగా ఉన్నట్లు కనిపించినా...దేశం కోసం పాటుపడే ఆయన అతురత చురకత్తిలా -మిగతా 2 లో







## తెలంగాణ విమోచనపై రేవంత్ వెనకడుగు

ఎవరికి భయపడి ఈ నిర్ణయం తీసుకున్నారు
కేసిఆర్‌కు నీకు తేడా లేదని రుజువయ్యింది
సిఎం రేవంత్ తీరుపై మండిపడ్డ కేంద్రమంత్రి బండి


హైదరాబాద్,
తెలంగాణ విమోచన దినోత్సవం నిర్వహించడంలో రేవంత్ రెడ్డి భయపడుతున్నారని కాంగ్రెస్ ప్రజా పాలనపై కేంద్రమంత్రి బండి సంజయ్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. -మిగతా 2 లో

## సీపీ కార్యాలయం ముందు బీఆర్ఎస్ ధర్నా

హరీష్ రావు సహా పలువురు నేతల అరెస్ట్



హైదరాబాద్,
సీపీ కార్యాలయం ముందు ఆందోళనకు దిగిన భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావుతో పాటు పలువురు నేతలను పోలీసులు అరెస్టు చేశారు. ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి ఇంటిపై దాడి చేసిన వారిని -మిగతా 2 లో



## హైకోర్టులో తెలంగాణకు ఊరట

విద్యుత్ కొనుగోళ్ల బిడ్‌లో పాల్గొనేలా ఆదేశం

హైదరాబాద్, బీఆర్ఎస్ హయాంలో చత్తీస్‌గఢ్ నుంచి విద్యుత్ కొనుగోళ్ల వ్యవహారంపై తెలంగాణ ప్రభుత్వం హైకోర్టులో లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేసింది. ఈ వ్యవహారంలో తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టులో ఊరట లభించింది. విద్యుత్ కొనుగోళ్లకు సంబంధించి బకాయిల చెల్లింపుపై గత -మిగతా 2 లో



## 17న ప్రజాపాలన దినోత్సవం

పబ్లిక్ గార్డెన్‌లో జెండా ఆవిష్కరించనున్న సిఎం
ఏర్పాట్లను సమీక్షించిన సిఎస్ శాంతికుమారి


హైదరాబాద్,
తెలంగాణ విమోచన దినం..సందర్భంగా ఈనెల 17వ తేదీన నిర్వహించే ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి ఉదయం హైదరాబాద్ పబ్లిక్ గార్డెన్ లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తారు. ఈ మేరకు ఏర్పాట్లపై అధికారులతో రాష్ట్ర -మిగతా 2 లో




## కౌశిక్ రెడ్డి..గాంధీల మధ్య సవాళ్లు ప్రతిసవాళ్లు

ఇద్దరి ఇంటి వద్దా భారీ బందోబస్తు ఏర్పాటు
తన ఇంటికి వస్తానని రానందుకు గాంధీ విమర్శలు
అనుచరులతో కలసి నేరుగా పాడి ఇంటికి గాంధీ
ఇరువర్గాల మొహరింపుతో ఉద్రిక్తత

హైదరాబాద్,
బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి.. కాంగ్రెస్‌లోకి మారిన ఎమ్మెల్యే అరికపూడి గాంధీ మధ్య సవాళ్లు, ప్రతిసవాళ్ల వ్యవహారం రాజకీయంగా రచ్చకు దారితీసింది. నగరంలోని మాదాపూర్‌లో ఉన్న ఎమ్మెల్యే పాడి -మిగతా 2 లో



## జర్నలిస్టుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

ఢిల్లీ జర్నలిస్టులతో సిఎం రేవంత్ రెడ్డి

న్యూఢిల్లీ,
జర్నలిస్టుల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకుంటున్న నిర్ణయాలకు ఢిల్లీ తెలుగు జర్నలిస్టులు కృతజ్ఞతలు తెలిపారు. .ఢిల్లీ కేంద్రంగా పనిచేస్తున్న తెలుగు జర్నలిస్టులు న్యూ ఢిల్లీలో పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి రేవంతర్ రెడ్డి ని గురువారం కలిశారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన -మిగతా 2 లో

## బీజేపీ పాలిత రాష్ట్రాల్లో అత్యాచార ఘటనలు



ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లుగా ఉంటోంది
ఘాటుగా విమర్శలు గుప్పించిన రాహుల్



న్యూఢిల్లీ,
బీజేపీ పాలిత రాష్ట్రాల్లో అత్యాచార ఘటనలు రోజురోజుకు పెరిగిపోతున్నా ఆ పార్టీ మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందని లోక్‌సభపక్ష నేత, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విమర్శించారు. మధ్యప్రదేశ్‌లో ట్రైనీ ఆర్మీ మహిళపై జరిగిన -మిగతా 2 లో

## కైశిక్‌ను టార్గెట్ చేసిన కాంగ్రెస్

కౌశిక్ రెడ్డి ఇంటిపై కాంగ్రెస్ నేతలు దాడి దారుణం
ఇది ముమ్మాటికీ హత్యాయత్నమే అన్న కేటీఆర్

హైదరాబాద్,
బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఇంటిపై కాంగ్రెస్ నేతలు దాడి చేయటాన్ని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా ఖండించారు. పట్టపగలే ఒక ఎమ్మెల్యే ఇంటికి వెళ్లి హత్యాయత్నానికి ప్రయత్నిస్తున్నారంటే రాష్ట్రంలో అసలు లా అండ్ ఆర్డర్ ఉందా? అని కేటీఆర్ ప్రశ్నించారు. కౌశిక్ రెడ్డిని గృహ నిర్బంధంలో ఉంచి పోలీసుల సాయంతో అరికెపూడి -మిగతా 2 లో





తరంగాలు
Tharangalu Daily News Paper
RNI. TELTEL / 2022 / 83463

# సీతారాం ఏచూరి ఇకలేరు...

(మొదటి తరువాయి)

ఉండేది. సమస్య ఎక్కడ ఉన్నా పరుగెత్తే ప్రవాహం ఆయన నైజం. చిన్న వయసులోనే రాజకీయాల్లో ఆరితేరారు. వామపక్షభావజాలం అనుణువణువూ నింపుకున్న ఏచూరి..నిరంతరం భారత ఆర్థిక అభివృద్ధి కోసం తపించేవారు. ఆయనే సీతారం ఏచూరి. ఇంతటి మహోన్నతుడు భారత రాజకీయాల్లో తనకంటూ ఓ చరిత్ర లిఖించుకున్నారు. అత్యతం పిన్నవయసులోనే దేశంలో అత్యున్నత స్థానానికి ఎదిగిన తెలుగు బిడ్డ. సీపీఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి(72) కన్నుమూశారు. ఊపిరితిత్తుల ఇన్ఫెక్షన్ కారణంగా ఢిల్లీ ఎయిమ్స్‌లో చికిత్స పొందుతూ గురువారం మధ్యాహ్నం 3.30 గంటలకు తుదిశ్వాస విడిచారు. ఊపిరితిత్తుల ఇన్‌ఫెక్షన్‌తో ఢిల్లీ ఎయిమ్స్‌లో కొద్ది వారాలుగా చికిత్స పొందిన ఆయన ఆరోగ్యం విషమించడంతో తుదిశ్వాస విడిచారు. ఆయన మృతితో భారత రాజకీయాల్లో ఓ ధృవతార నింగికేగింది. ఆయన మృతికి ప్రధాని మోడీ, రాహుల్ గాంధీ, సిపిఎం పోలిట్ బ్యూరో సమా పలువురు నేతలు సంతాపం ప్రకటించారు. ఆర్థికవేత్త, సామాజిక కార్యకర్త, కాలమిస్ట్‌గా గుర్తింపు పొందిన ఏచూరి.. 1992 నుంచి పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడిగా ఉన్నారు. 2005 నుంచి 2017 వరకు రాజ్యసభ సభ్యుడిగా కొనసాగారు. 32 ఏళ్లుగా సీపీఎం పొలిట్‌బ్యూరో సభ్యుడిగా కొనసాగు తున్న ఏచూరి 2015లో ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు. 2005 - 2017 వరకు బెంగాల్ నుంచి రాజ్యసభ సభ్యుడిగా పని చేశారు. ఆయన పూర్తిపేరు ఏచూరి సీతారామరావు. 1952 ఆగస్టు 12 చెన్నైలో వైదేహి బ్రాహ్మణులైన సర్వేశ్వర సోమయాజులు ఏచూరి,కల్పకం దంపతులకు జన్మించారు. తండ్రి సర్వేశ్వర సోమయాజులు ఏచూరి ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ కార్పొరేషన్లో ఇంజినీర్‌గా పని చేశారు. తల్లి కల్పకం ఏచూరి ప్రభుత్వ అధికారిగా ఉండేవారు. ఏచూరి బాల్యం ఎక్కువగా హైదరాబాద్‌లోనే సాగింది. భాగ్యనగరంలోని అల్ సెయింట్స్ హైస్కూల్లో ఆయన మెట్రిక్యులేషన్ పూర్తి చేశారు. అనంతరం ఢిల్లీకి వెళ్లి ప్రెసిడెంట్స్ ఎస్టేట్ స్కూల్లో చేరారు. 1970లో సీబీఎస్సీ సెకండరీ పరీక్షలో ఆల్ ఇండియా ర్యాంకర్‌గా నిలిచారు. సెయింట్ స్టీఫెన్స్ కాలేజీలో ఎకనామిక్స్‌లో బీఏ పూర్తి చేశారు. జేఎన్‌యూ నుంచి ఎంఏ పట్టా పొందారు. అనంతరం అక్కడే పీహెచ్డీ కోర్సులో చేరారు. అయితే అప్పటికే దేశవ్యాప్తంగా ఎమ్జన్గ÷న్సీ విధించడం.. ఏచూరిని అరెస్ట్ చేయడంతో పీహెచ్‌డీని కొనసాగించలేకపోయారు. సీతారం ఏచూరి రెండు వివాహాలు చేసుకున్నారు. ఆయన మొదటి భార్య ఇంద్రాణి మజుందార్ కాగా.. జర్నలిస్టు సీమా చిత్తీ రెండో భార్య. ఏచూరి రెండో భార్య సీమా చిస్తీ జర్నలిస్టు. తన భార్య తనకు ఆర్థికంగా సహకరిస్తుందని ఏచూరి ఒకసారి చెప్పారు. మొదటి భార్యకి ఒక కుమార్తె, కుమారుడు సంతానం ఉండేది. అయితే కుమారుడు ఆశిష్.. 2021 ఏప్రిల్ 22న కొవిడ్‌తో మరణించారు. తప్పు జరిగితే సహించలేని మనస్థత్వం ఏచూరిది. అందుకే చిన్నప్పటి నుంచే రాజకీయాల్లోకి రావాలనే కుతూహలం ఉండేది. విద్యార్థిగా ఉన్నప్పుడే ఎస్ఎఫ్ఎస్ఐ నేతగా 1974లో సీతారాం ఏచూరి రాజకీయ ప్రస్థానం ప్రారంభమైంది. 1975లో జేఎన్‌యూ విద్యార్థిగా ఉన్నప్పుడు కమ్యూనిస్టు భావజాలానికి ఆకర్షితులై సీపీఎంలో చేరారు. మాజీ ప్రధాని ఇందిరా గాంధీ విధించిన ఎమర్జెన్సీ బాధితుల్లో ఏచూరి కూడా ఒకరు. ఎమర్జెన్సీ సమయంలో ఆయన్ని పోలీసులు అరెస్ట్ చేశారు. జేఎన్‌యూ విద్యార్థి సమాఖ్యకు ఏచూరి మూడుసార్లు అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. సీపీఎం మాజీ ప్రధాన కార్యదర్శి ప్రకాశ్ కారత్‌తో కలిసి జేఎన్‌యూను వామపక్షాలకు కంచుకోటగా మార్చారు. అనంతరం ఎస్ఎఫ్ఎస్ఐ ప్రధాన కార్యదర్శిగా, అధ్యక్షుడిగా పనిచేశారు. 1984లో సీపీఎం కేంద్ర కమిటీలో చేరారు. 1990లో పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడిగా, 2005లో వెస్ట్ బెంగాల్ నుంచి తొలిసారి రాజ్యసభకు ఎన్నికయ్యారు. 2015లో విశాఖపట్నంలో జరిగిన 21వ సీపీఎం మహాసభల్లో పార్టీ ఐదో ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కేరళ విప్లవ సూర్యుడు వీఎస్ అచ్యుతానందన్‌కి ఏచూరి అత్యంత సన్నిహితుడు. ప్రజా సమస్యలు, ఇతర అంశాలపై గళం విప్పుతూ.. ఎగువ సభలో సీతారాం ఏచూరి గుర్తింపు పొందారు. 1996లో యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వం కోసం 'కామన్ మినిమమ్ ప్రోగ్రామ్' ముసాయిదాను రూపొందించడం లో మాజీ కేంద్ర మంత్రి పి.చిదంబరంతోపాటు ఏచూరి కీలకంగా వ్యవహరించారు. 2004లో యూపీఏ సంకీర్ణ ప్రభుత్వ నిర్మాణంలోనూ ముఖ్య భూమిక పోషించారు.

# కౌశిక్ రెడ్డి..గాంధీల మధ్య సవాళ్లు ప్రతిసవాళ్లు

(మొదటి తరువాయి)

కౌశిక్ రెడ్డి ఇంటికి అరికపూడి గాంధీ తన అనుచరులను వెంటబెట్టుకొని వెళ్లారు. దీంతో అక్కడ రచ్చరచ్చ జరిగింది. కౌశిక్ ఇంట్లోకి వెళ్లేందుకు అనుమతివ్వాలంటూ గాంధీ అనుచరులు, కాంగ్రెస్ కార్యకర్తలు పోలీసులతో వాగ్వాదానికి దిగారు. పోలీసులను తోసుకొని

లోపలకు వెళ్లే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో ఇరు పార్టీల నేతలు, కార్యకర్తలు పరస్పరం దాడులు చేసుకున్నారు. కౌశిక్ రెడ్డి, బీఆర్ఎస్ నేతలపై కోడిగుడ్లు, టమాటాలు విసిరినట్టుగా తెలుస్తోంది. ఆయన ఇంటి అద్దాలు కూడా పగిలినట్టుగా సమాచారం. ఊహించని పరిణామంతో అక్కడ బీతావాహ పరిస్థితి నెలకొంది.కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలి రావడంతో నియంత్రించడం పోలీసులకు కూడా కాస్త కష్టంగా మారింది. అయినప్పటికీ పోలీసులు అరికపూడి గాంధీని అదుపులోకి తీసుకున్నారు. ఆయనను ఇంటికి తరలించారు. పాడి కౌశిక్ రెడ్డి తన ఇంటికి వస్తానని రాలేదు కాబట్టే తాను ఆయన ఇంటికి వెళ్లానని గాంధీ అన్నారు. నా ఇంటికి నువ్వు రాలేకపోయావ్.. నేనే మీ ఇంటికి వచ్చా. కౌశిక్ రెడ్డి ఒక బ్రోకర్. కౌశిక్ రెడ్డి వచ్చాక బీఆర్ఎస్ నాశనమైంది. అతడి వల్లే పార్టీ ఓడిపోయిందని అన్నారు. తన ఇంటిపై ఎమ్మెల్యే అరికపూడి గాంధీ అనుచరులు దాడికి పాల్పడిన ఘటనపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి స్పందించారు. గాంధీ తన రౌడీలను తీసుకొని నా ఇంటి మీదకు వచ్చాడు. నాపై హత్యాయత్నం చేశారు. పోలీసులే దగ్గరుండి దాడి చేయించారు. ఈ చర్యకు కచ్చితంగా ప్రతిచర్య ఉంటుంది. రేపు ఏం జరుగుతుందో మీరు చూస్తారు. రేపు కచ్చితంగా అరికపూడి గాంధీ ఇంటికి వెళ్లి తీరుతా' అని అన్నారు. దాడి ఘటనకు ముందు కౌశిక్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూఅరికపూడి గాంధీపై మండిపడ్డారు. 'బ్రోకర్‌వి నువ్వా నేనా.. టీడీపీలో గెలిచి బాబును మోసం చేశావు.. బీఆర్ఎస్‌లో గెలిచి కేసీఆర్‌ను మోసం చేశావు' అని నిందించారు. 'మిస్టర్ గాంధీ గుర్తు పెట్టుకో.. సీఎం అవుతానని చెప్పుకున్న ఈటెలను బొంద పెట్టిన మగాణ్ణి నేను.. తెలంగాణ గడ్డ మీద పుట్టిన బిడ్డను అంటూ హెచ్చరికలు జారీ చేశారు. 'ఎక్కడ నుంచో వచ్చి నాకు సవాల్ చేస్తే ఊరుకుంటానా?' అంటూ కౌశిక్ రెడ్డి మండిపడ్డారు. రేపు ఉదయం 11గంటలకు మా మేడ్చల్ జిల్లా అధ్యక్షుని నాయకత్వంలో గాంధీ ఇంటికి వెళతామని కౌశిక్ రెడ్డి తెలిపారు. జిల్లా బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు అంతా రావాలని పిలుపునిస్తున్నానన్నారు. కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు అనుమతితో చెబుతున్నానన్నారు. 'నీకు నాకు ఏమైనా తగాదాలు ఉన్నాయా? నీకు నాకు ఏం పంచాయితీ? బీఆర్ఎస్ బి ఫామ్ మీద గెలిచి కాంగ్రెస్ లోకి వెళ్లడానికి సిగ్గు అనిపించడం లేదా?' అని ప్రశ్నించారు. మగాడివి ఐతే రాజీనామా చేసి మళ్లీ గెలువాలంటూ కౌశిక్ రెడ్డి సవాల్ విసిరారు. అక్కడే మీ బలం, మా బలం ఏంటో తేల్చుకుందామన్నారు. అప్పుడు మొనగాడివి అని ఒప్పుకుంటానని కౌశిక్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్‌లో ఉంటే తెలంగాణ భవన్‌కు రావాలంటూ పాడి కౌశిక్ రెడ్డి సవాల్ విసిరారు. గాంధీ ఇంటికి బయలుదేరుతా అనగానే తన ఇంటి చుట్టూ కంచెలు వేశారని కౌశిక్ రెడ్డి విమర్శించారు. తనను ముందస్తుగా అరెస్ట్ చేశారన్నారు. బీఆర్ఎస్ పార్టీలో ఉన్నప్పుడు తాను కూడా గాంధీకి సహచర ఎమ్మెల్యేనేనని అన్నారు. ఇద్దరం ఒకే పార్టీలో ఉంటే ఇద్దరం కలిసి బీఆర్ఎస్ భవన్‌కు వెళతామన్నానని.. దానికి గాంధీ ఎందుకు ఉలిక్కిపడుతున్నారని ప్రశ్నించారు. బీఆర్ఎస్ పార్టీ మారనప్పుడు బీఆర్ఎస్ పార్టీ జెండా పెట్టుకోవడానికి ఎందుకు అభ్యంతరం అని నిలదీశారు. కాంగ్రెస్ పార్టీలో చేరానన్నది మీరే కదా? అని ప్రశ్నించారు. అలాంటప్పుడు మీకెందుకు అంత భయం అవుతుందని నిలదీశారు. ఎప్పుడూ కేసీఆర్ వ్యక్తిగతగా ఏ ఎమ్మెల్యేలకు కండువాలు కప్పలేదని అలా నిరూపిస్తే రాజీనామా చేస్తానని అన్నారు.

## బీజేపీ పాలిత రాష్ట్రాల్లో అత్యాచార ఘటనలు

(మొదటి తరువాయి)

అత్యాచార ఘటనను ఉద్దేశిస్తూ ఆయన ఎక్స్‌లో ఓ పోస్ట్ చేశారు. 'ట్రైనీ ఆర్మీ అధికారులపై దాడి, వారి స్నేహితురాలిపై అత్యాచారం సమాజాన్ని సిగ్గుపడేలా చేసింది. బీజేపీ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో శాంతిభద్రలు కరవయ్యాయి. మహిళలపై రోజురోజుకు పెరుగుతోన్న నేరాలపట్ల బీజేపీ ప్రదర్శిస్తోన్న ప్రతికూల వైఖరి ఆందోళన కలిగిస్తోంది. అధికార యంత్రాంగం వైఫల్యం వల్లే నేరస్థులు ఇలాంటి పనులకు పూనుకుంటు న్నారు. ఈ నేరాలు అమ్మాయిల స్వేచ్ఛ, ఆకాంక్షలకు అడ్డంకిగా మారతాయి. దేశ జనాభాలో సగ భాగమైన ఆడపిల్లలపై ఇలాంటి ఘటనలు జరుగుతున్నా.. ఇంకా ఎంతకాలం కళ్లుమూసుకొని ఉంటారని రాహుల్ ప్రశ్నించారు. మధ్యప్రదేశ్‌కు చెందిన ఆర్మీ అధికారులు మోవ్ ఆర్మీ కాలేజీలో శిక్షణ పొందుతున్నారు. అధికారులు ఇద్దరూ మధ్యాహ్న సమయంలో మహిళా స్నేహితులతో కలిసి ఛోటీ జామ్‌లోని ఫైరింగ్ రేంజ్‌కు వెళ్లారు. అయితే వారిని అకస్మాత్తుగా 8 మంది వ్యక్తులు పిస్టల్స్, కత్తులు, కర్రలతో చుట్టుముట్టారు. డబ్బు, నగలు, వస్తువులు దోచుకోవడానికి వచ్చిన దుండగులు ఇద్దరు ట్రైనీ అధికారులను దారుణంగా కొట్టారు. ఒక ఆఫీసర్‌ని, ఒక మహిళను బందీలుగా మార్చుకున్న దుండగులు.. మరో అధికారిని, ఒక మహిళను వదిలిపెట్టి రూ.10 లక్షలు తీసుకొచ్చి బందీలుగా ఉన్నవారిని విడిపించుకోవాలని డిమాండ్ చేశారు. దీంతో వారి చెర నుంచి బయటపడ్డ ఆర్మీ అధికారి వేగంగా తన ఆర్మీ యూనిట్ వద్దకు వెళ్లి విషయాన్ని కమాండింగ్ అధికారికి చెప్పారు. అదే సమయంలో డయల్-100 ద్వారా పోలీసులకు కూడా సమాచారం అందించారు. దీంతో హుటాహుటిన పోలీసులు, సైనిక అధికారులు ఘటనా స్థలానికి బయలుదేరి వెళ్లారు. అయితే వాహనాలను ముందుగానే గమనించిన దుండగులు అక్కడి నుంచి పరారయ్యారు. బాధితులు నలుగురినీ వైద్య పరీక్షల కోసం ఆసుపత్రికి తరలించారు. ఇద్దరు ఆర్మీ అధికారులకు గాయాలు అయ్యాయని వైద్యులు తెలిపారు.

# కైశిక్‌ను టార్గెట్ చేసిన కాంగ్రెస్

(మొదటి తరువాయి)

గాంధీ అనుచరులు రెచ్చిపోయి దాడులకు పాల్పడటమేమిటని అన్నారు. రాష్ట్రాన్ని ఫ్యాక్షనిజం, రౌడీయిజానికి అడ్డాగా మార్చేస్తుండటం చూస్తుంటే బాధేస్తుందని అన్నారు. ఇది కచ్చితంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేయించిన దాడేనని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. త కొన్ని రోజులుగా ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ, పార్టీ ఫిరాయింపులకు పాల్పడిన ఎమ్మెల్యేలపై న్యాయపోరాటం చేస్తున్న కౌశిక్ రెడ్డిని ఈ ప్రభుత్వం టార్గెట్ చేసిందని అన్నారు. కావాలనే తనపై అక్రమ కేసులు, హత్యాయత్నాలకు పాల్పడి బెదిరించే ప్రయత్నం చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి ఉడుత ఊపులకు బీఆర్ఎస్ బెదరదని కేటీఆర్ స్పష్టం చేశారు. దాడికి పాల్పడిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. కౌశిక్ రెడ్డిని చంపే కుట్ర చేస్తున్నారని ఆయనకు ఏమైనా జరిగితే ప్రభుత్వమే బాధ్యత వహించాలని అన్నారు. అరికెపూడి గాంధీ ఇంటికి వెళ్తానన్న కౌశిక్ రెడ్డిని గృహ నిర్భంధంలో ఉంచిన పోలీసులు.. అరికెపూడి గాంధీని మాత్రం కౌశిక్ రెడ్డి ఇంటికి వచ్చేందుకు ఎలా అనుమతించారని కేటీఆర్ ప్రశ్నించారు. వందల మంది రౌడీలు కోడిగుడ్లు, రాళ్లతో దాడులు చేశారంటే పక్కా ముందస్తుగా ఎ÷-లాన్ చేసే ఈ దాడి చేశారని కేటీఆర్ అన్నారు. పూర్తిగా ప్రభుత్వం, పోలీసుల సహకారంతో కౌశిక్ రెడ్డిపై దాడి చేసే ప్రయత్నం జరిగిందన్నారు. ఇలాంటి చిల్లర చేష్టలకు పాల్పడుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని చూస్తుంటే జాలేస్తోందని అన్నారు.

# తెలంగాణ విమోచనపై రేవంత్ వెనకడుగు

(మొదటి తరువాయి)

ఎవరికి భయపడి ఈ నిర్ణయం తీసుకున్నారని ప్రశ్నించారు. తెలంగాణ సమాజానికి జవాబు చెప్పాలన్నారు. కేసీఆర్... రేవంత్ రెడ్డి సేమ్ టు సేమ్ అంటూ వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వానికి, కాంగ్రెస్ ప్రభుత్వానికి అస్సలు తేడా లేదని ఎద్దేవా చేశారు. సెప్టెంబర్ 17పై సీఎం రేవంత్ రెడ్డి మాట మార్చటం సిగ్గుచేటన్నారు. ఆరు గ్యారంటీలను డైవర్ట్ చేయటానికే హైడ్రా పేరుతో డ్రామా ఆడుతున్నారని మండిపడ్డారు. ప్రజా పాలన దినోత్సవం కాదని... విమోచన దినోత్సవాన్ని అధికారికంగా జరపాలని డిమాండ్ చేశారు. రైతులను నడ్డి విరచటమే కాంగ్రెస్ ప్రజ పాలన అంటూ వ్యాఖ్యలు చేశారు. నిరుద్యోగులను మోసం చేయటమే కాంగ్రెస్ ప్రజాపాలన అని విమర్శించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కొట్టుకోవటమే ప్రజాపాలన అని అన్నారు. విదేశాల్లో భారతదేశంపై రాహుల్ గాంధీ వ్యాఖ్యలు సిగ్గుచేటన్నారు. టెర్రరిస్టులతో రాహుల్ గాంధీకి సంబంధాలున్నాయని ఆరోపించారు. ఎలక్షన్ కమిషన్ బీజేపీ కంట్రోల్‌లో ఉంటే 500 ఎంపీ సీట్లు గెలుచుకునేవాళ్ళమని తెలిపారు. సిక్కులను ఊచకోత కోసిందే రాహుల్ గాంధీ కుటుంబం అంటూ కేంద్రమంత్రి బండి సంజయ్ విరుచుకుపడ్డారు.

## హైకోర్టులో తెలంగాణకు ఊరట

(మొదటి తరువాయి)

కొంతకాలంగా వివాదం కొనసాగుతోంది. బకాయిలు చెల్లించకపోవడంతో విద్యుత్ కొనుగోలు బిడ్‌లో తెలంగాణ డిస్కమ్‌లు పాల్గొనకుండా నేషనల్ డిస్పాచ్ సెంటర్ అడ్డుకుంది. రూ.261 కోట్ల బకాయిలు చెల్లించాలని పవర్ గ్రిడ్ ఫిర్యాదు చేసింది. గురువారం ఉదయం నుంచి తెలంగాణ డిస్కంలను విద్యుత్తు కొనుగోలుకు బిడ్లు వేయకుండా పవర్ ఎక్ఛేంజీలు నిలిపివేశాయి. విద్యుత్ కొనుగోలు బిడ్‌లో పాల్గొనకుండా అడ్డుకున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేసింది. ట్రాన్స్ కో-జెన్ కో సీఎండీ రోనాల్డ్ రాస్ వాదనల కోసం హైకోర్టుకు వెళ్లారు. విచారణ జరిపిన ఉన్నత న్యాయస్థానం నేషనల్ లోడ్ డిస్పాచ్ సెంటర్ నిర్ణయంపై మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణ ప్రభుత్వాన్ని విద్యుత్ బిడ్డింగ్‌కు అనుమతించాలని ఎన్ఎల్‌డీసీని ఆదేశించింది. దీంతో విద్యుత్ కొనుగోలు బిడ్డింగ్‌లో పాల్గొనేందుకు ప్రభుత్వానికి అడ్డంకి తొలగింది. ఛత్తీస్‌గఢ్ నుంచి విద్యుత్‌ను తెచ్చుకునేందుకు గత ప్రభుత్వం పవర్‌గ్రిడ్ కార్పొరేషన్‌తో విద్యుత్ సరఫరా కోసం కారిడార్‌ను బుక్ చేసింది. ఈ కారిడార్ వివాదం ఇప్పుడు తెలంగాణ డిస్కంల మెడకు చుట్టుకుందని అధికారులు చెబుతున్నారు. గత ప్రభుత్వం కారిడార్లను ముందుగానే బుక్ చేసుకుందని, కేవలం 1000మెగా వాట్ల కారిడార్ సరిపోతుండగా.. అవసరం లేకపోయినా మరో 1000 మెగావాట్ల అడ్వాన్స్ కారిడార్లను బుక్ చేసిందని చెబుతున్నారు. అయితే.. ఛత్తీస్‌గఢ్ కు కరెంటు వచ్చే అవకాశం లేకపోవడంతో ఈ కారిడార్‌ను ప్రభుత్వం సగంలోనే రద్దు చేసింది.

## సీపీ కార్యాలయం ముందు బీఆర్ఎస్ ధర్నా

(మొదటి తరువాయి)

అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ సీపీ కార్యాలయం ముందు భారాస నేతలు ఆందోళనకు దిగారు. దీంతో మధ్యాహ్నం నుంచి సీపీ కార్యాలయం వద్ద ఉద్రిక్తత చోటు చేసుకుంది. ఒక దశలో పోలీసులతో కౌశిక్‌రెడ్డి వాగ్వాదానికి దిగారు. పీఏసీ ఛైర్మన్ అరెకపూడి గాంధీని విడుదల చేయడంపై భారాస నేతలు అభ్యంతరం తెలిపారు. అరెకపూడిపై హత్యాయత్నం కేసు నమోదు చేయాలని, బాధ్యులైన పోలీసు అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వేముల ప్రశాంత్‌రెడ్డి, పల్లా రాజేశ్వర్‌రెడ్డి, సబితా ఇంద్రారెడ్డి, గంగుల కమలాకర్‌తో పాటు పలువురు నేతలను పోలీసులు అరెస్టు చేశారు. అధికార కాంగ్రెస్, విపక్ష బీఆర్ఎస్ మధ్య మాటల మంటలు రేగుతున్నాయి. ఈ క్రమంలో సైబరాబాద్ సీపీ కార్యాలయం వద్ద ఉద్రిక్తత చోటు చేసుకుంది. అరికెపూడి గాంధీ అనుచరులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ.. సీపీ కార్యాలయం ఎదుట బీఆర్ఎస్ నేతలు నిరసనలు తెలిపారు. న్యాయం చేసేవరకు సీపీ ఆఫీస్‌ను వదిలేది లేదని అక్కడే బైటాయించారు. చివరికి బీఆర్ఎస్ నేతలు హరీశ్‌రావు, వేముల ప్రశాంత్‌రెడ్డి, పల్లా రాజేశ్వర్‌రెడ్డితో పాటు పలువురిని పోలీసులు అదుపులోకి తీసుకొని శంషాబాద్ పీఎస్‌కు తరలించారు.

# జర్నలిస్టుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

(మొదటి తరువాయి)

చర్యలకు గాను ఢిల్లీ జర్నలిస్టుల బృందం ఈ సందర్భంగా సీఎం రేవంతరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. సీఎంతో జరిగిన ఆత్మీయ సమావేశంలో పాత్రికేయుల ఇండ్లు, హెల్త్ కార్డ్స్, అక్రిడేషన్ల గురించి చర్చించారు. ముఖ్యంగా మీడియా అకాడమీకి రూ. పదికోట్లు ప్రకటించినందుకు జర్నలిస్టుల ప్రతినిధి బృందం హర్షం వ్యక్తం చేసింది. జర్నలిస్టుల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందని సీఎం పునరుద్ఘాటించారు. జర్నలిస్టుల సంక్షేమం, భద్రత కోసం తగిన చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. వ్యవస్థలో జర్నలిస్టులు కీలకమని, బాధ్యతాయుతమైన రిపోర్టింగ్‌కు తమ సహకారంఎప్పుడూ ఉంటుందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

## 17న ప్రజాపాలన దినోత్సవం

(మొదటి తరువాయి)

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి సమీక్షించారు. ప్రజా పాలన దినోత్సవ నిర్వహణ ఏర్పాట్లపై డా. బీ.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో ఉన్నత స్థాయి అధికారుల సమావేశాన్ని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి నిర్వహించారు. ప్రజాపాలన దినోత్సవమైన 17వ తేదీన ఉదయం ముఖ్యమంత్రి అమరవీరుల స్తూపం వద్ద అమరులకు నివాళులు అర్పిస్తారని, అనంతరం పబ్లిక్ గార్డెన్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. అక్కడ పోలీసు గౌరవ వందనం స్వీకరించిన అనంతరం ముఖ్యమంత్రి ప్రసంగం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు విస్తృత ఏర్పాట్లను చేయాలని సంబంధిత అధికారులను సి.ఎస్. ఆదేశించారు. సభా స్థలంలో మౌలిక సదుపాయాల కల్పన, ఆహ్వానితుల వాహనాలకు సరైన పార్కింగ్ సదుపాయం, శానిటేషన్, పీఏ సిస్టం, భద్రతా తదితర ఏర్పాట్లను చేపట్టాలని అన్నారు.

తరంగాలు
Tharangalu Daily News Paper
RNI . TELTEL / 2022 / 83463

# పశుసంవర్ధక శాఖను పట్టించుకోని ప్రభుత్వం.

### -జిఎంపిఎస్ రాష్ట్ర కార్యదర్శి ఉడత రవీందర్

**తరంగాలు ప్రతినిధి/ వరంగల్:**
రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది నెలలు అవుతున్నా నేటికీ పశుసంవర్ధక శాఖను పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉడుత రవీందర్ అన్నారు.గురువారం హనుమకొండలోని గొర్రెలు, మేకల పెంపకం దారుల సంఘం జిల్లా కమిటీ సమావేశం గంటే సమ్మయ్య అధ్యక్షతన రామ్ నగర్ లో జరిగింది.ఈ సమావేశానికి ఉడుత రవీందర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి పది నెలలు అవుతున్న నేటికీ గొర్రెలు,మేకలకు మందులు వ్యాక్సిన్స్ లేక గొర్ల కాపర్లు ప్రైవేటు మెడికల్ స్టోర్ లో కొనుగోలు చేస్తూ ఆర్థికంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం



చేశారు.శాఖ రాష్ట్ర డైరెక్టర్ ను కూడా నియమించకపోవడం గొర్ల పెంపకం దారుల అభివృద్ధి సంస్థకు చైర్మన్ కేటాయించపోవడం బాధాకరమన్నారు. పశుసంవర్ధక శాఖ మంత్రిని కేటాయించకుండా శాఖను నిర్లక్ష్యం చేస్తున్నారని మండిపడ్డారు.గొర్రెలు మేకల పెంపకం దారుల ప్రైమరీ సొసైటీల పదవీకాలం పూర్తి అయి 13 సంవత్సరాలు పూర్తయి పోయింది. ఈ కాలంలో రెండు టర్మలు పూర్తి కావాల్సిన ఎన్నికలు ఇప్పటివరకు జరుపకపోవడం అంటే సొసైటీలను నిర్వీర్యం చేయడమేనని అన్నారు.అనంతరం జిల్లా కార్యదర్శి కాడబోయిన లింగయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు గొల్ల కురుమల అకౌంట్లో రెండు లక్షల నగదు బదిలీ చేస్తామని హామీ ఇచ్చి ఎన్నికలు అయిపోయిన తర్వాత గొల్ల కురుమలకు గొర్ల పంపిణీ చేయకుండా మోసం చేసిందని అన్నారు.50 సంవత్సరాలు దాటిన వారికి 5000 పెన్షన్ ఇవ్వాలని,ప్రమాదవశాత్తు మరణించిన గొర్ల కాపరులకు 10 లక్షల ఎక్స్గ్రేషియా ఇవ్వాలని,గొర్లకు మేకలకు ఇన్సూరెన్స్ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రమేష్, ఉపాధ్యక్షులు వేల్పుల రమేష్, బండారి నారాయణ సమ్మయ్య, చీరలు పర్వతాలు, సాంబరాజు, నాగేశ్వరరావు, రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ నిమర్జన ప్రదేశాలను పరిశీలించిన సిపి,కలెక్టర్



**తరంగాలు ప్రతినిధి/ హన్మకొండ:**



ఈనెల 16వ తేదీన ట్రై సిటీ పరిధిలో జరిగే గణేష్ నిమజ్జన ఏర్పాట్లను వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య పరిశీలించారు.గురువారం కాజీపేటలోని బంధం చెరువు, హనుమకొండలోని సిద్దేశ్వర గుండం, హాసన్ పర్తి చెరువులను వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, మున్సిపల్ కమిషనర్ అశ్వనీ తానాజీ వకాడే, సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమా, కాజీపేట్, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ లు తిరుమల్, జితేందర్ రెడ్డితో పాటు నీటి పారుదల, రెవెన్యూ, మున్సిపల్ అధికారులు, విద్యుత్తు,స్థానిక పోలీస్ అధికారులతో పరిశీంచారు.నిమర్జన కార్యక్రమ నిర్వహణకు చేయాల్సిన ఏర్పాట్లపై క్షేత్ర స్థాయిలో సిపి, కలెక్టర్ సంబంధిత అధికారులతో సమీక్షా చేశారు. ముఖ్యంగా నిమజ్జనం జరిగే ప్రాంతంలో ఏర్పాటు చేయాల్సిన క్రెన్లు,సిబ్బంది నియామకం, విద్యుత్తు ఏర్పాట్లు, బారికేడ్ల నిర్మాణం, తెప్పల ఏర్పాటు పై సిపి, కలెక్టర్ అధికారులతో చర్చించారు.

## కామ్రేడ్ సీతారాం ఏచూరి మృతి పట్ల యంసిపిఐ(యు) విప్లవ జోహార్లు...



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి:**
సిపిఎం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి గా బాధ్యతలు నిర్వహిస్తూ మృతి చెందిన కామ్రేడ్ సీతారాం ఏచూరి మృతి పట్ల యంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వస్కుల మట్టయ్య యం సి పి ఐ (యు) నల్లగొండ జిల్లా కార్యదర్శి వస్కుల సైదమ్మ యం సి పి ఐ (యు) రాష్ట్ర కమిటీ సభ్యులు పోతుగంటి కాశి ప్రగాఢ సంతాపం ప్రకటించారు.కామ్రేడ్ ఏచూరి కుటుంబ సభ్యులకు, సిపిఎంకేంద్ర, రాష్ట్ర కమిటీ కి, సిపిఎం శ్రేణులకు సానుభూతి తెలిపినారు. కామ్రేడ్ ఏచూరి మరణం ఇండియా లో నేడు నెలకొన్న రాజకీయ సంక్లిష్ట పరిస్థితుల్లో ఎంతో తీరని లోటు అని .కామ్రేడ్ ఏచూరి ఆగష్టు 19 నుంచి చికిత్స పొందుతూ నేడు మరణించిన తీరు భారత కమ్యూనిస్ట్ ఉద్యమం లో రెండొవ తరానికి చెందిన సిద్దాంత నిబద్దత కలిగిన నాయకున్ని భారత కమ్యూనిస్ట్ ఉద్యమం కొల్పోవటం బాధాకరం అని అన్నారు కామ్రేడ్ ఏచూరి పార్లమెంటు లో నిర్వహించిన పాత్ర కానీ దేశం లో క్లిష్ట రాజకీయ పరిస్థితులు నెలకొన్న సమయంలో కానీ బహుభాషా కోవిదుడిగా నిర్వహించిన పాత్ర యావత్ కమ్యూనిస్టు ఉద్యమానికి ఒక చుక్కాని లా ఉండేది అని అన్నారు.కామ్రేడ్ సీతారాం ఏచూరి మరణం పట్ల యంసిపిఐ (యు) నల్లగొండ జిల్లా కమిటీ ప్రగాఢ సంతాపం తెలుపుతున్నది. విప్లవ వందనాలతో యంసిపిఐ (యు) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వస్కుల మట్టయ్య

## సబ్ కలెక్టర్ ను కలిసిన మిర్యాలగూడ జిల్లా సాధన సమితి నాయకులు



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**
మిర్యాలగూడ జిల్లా సాధన సమితి స్టీరింగ్ కమిటీ నాయకులు గురువారం నూతన సబ్ కలెక్టర్ ను కలిసి ప్రజల ప్రధాన సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ సమావేశంలో డాక్టర్ రాజు, మారం శ్రీనివాస్, మాలోత్ దశరథ్ నాయక్, డాక్టర్ ముని ర్, కోల సైదులు, రతన్ సింగ్ నాయక్, తాళ్ల పల్లి రవి, మాడుగుల శ్రీనివాస్, బంటు సైదులు వంటి నేతలు పాల్గొన్నారు.వీరంతా కొత్త సబ్ కలెక్టర్ కు నోట్ పుస్తకాలు, పెన్నులు అందించి వినతి పత్రం సమర్పించారు. వీరు మాట్లాడుతూ, మిర్యాలగూడ సాగర్ నియోజకవర్గ పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు స్థానికంగా పరిష్కారం కావాలి. ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లి వ్యయ ప్రయాసలకు లోనవకుండా, డివిజన్ కార్యాలయంలోనే సమస్యలు పరిష్కారం కావాలని ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి అని సూచించారు. జిల్లా ఏర్పాటుకు ప్రభుత్వం ప్రతిపాదన చేసేందుకు అవగాహన కల్పించాలని కోరుతూ, భూసమస్యలు, ట్రాఫిక్ సమస్యలు, యువతలో గంజాయి వంటి మత్తు పదార్థాల వాడకం నివారించేందుకు తగు చర్యలు చేపట్టాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు నిజమైన పేదలకు చేరేలా చూడాలి అని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సాధన సమితి నాయకులు దాసరాజు జయరాజు, పారుక్, అంజయ్య, నల్లగంతులు నాగభూషణం, సైద నాయక్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ నిమజ్జనంకు పటిష్ట చర్యలు తీసుకోవాలి

### -మండల ప్రత్యేకాధికారి యం. నీరజ



**తరంగాలు/పర్వతగిరి:**
గురువారం రోజు మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో మండల ప్రత్యేకాధికారి యం నీరజ పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రత్యేకాధికారి మాట్లాడుతూ గ్రామాల్లో గణేష్ నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని, లైట్లు ఏర్పాటు చేయాలని, పారిశుధ్యం పనులు సక్రమంగా చేయించాలని, 17 వ తేదీన నాటుదాం ఒక చెట్టు అమ్మ పేరు మీద కార్యక్రమంలో భాగంగా అన్ని గ్రామాల్లో మొక్కలు నాటించాలని ఆదేశించారు. ఎంపీడీఓ మాలోతు శంకర్ నాయక్ మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శులు అందరూ ప్రతి రోజూ ఉదయం 8 లోపు డిఎస్ఆర్ అప్లోడ్ చేయాలని, 100% టాక్స్ వసూలు చేయాలని చెప్పడం జరిగింది. అలాగే శుక్రవారం రోజు అన్ని గ్రామాల్లో డ్రాఫ్ట్ ఓటరు లిస్ట్ ప్రదర్శించాలని చెప్పారు.ఈ సమావేశంలో మండల ప్రత్యేకాధికారి నీరజ, ఎంపీడీఓ మాలోతు శంకర్ నాయక్,ఎంపీవో పాక శ్రీనివాస్,ఏపిఓ సుశీల్ కుమార్,ఈసీ రాజు, పంచాయతీ కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్లు మరియు ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## యాదగిగుట్ట పట్టణంలో మహా అన్నదాన కార్యక్రమము

### -హాజరైన ఆలేరు మాజీ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందరెడ్డి





**తరంగాలు న్యూస్, ఆలేరు ఆర్సీ:**
వినాయకచవితి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా యాదాద్రి భువనగిరిజిల్లా యాదగిరిగుట్ట పట్టణంలోని శ్రీలక్ష్మీగణేష్ యువజన సంఘం వారి ఆధ్వర్యంలో శివగల్లీ,మెయిన్ రోడ్, వద్ద గణపతి మండపాన్ని, సందర్శించి గణపతిపూజమహా అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఆలేరు మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీతా మహేందర్ రెడ్డి.ఈ మహా అన్నదాన కార్యక్రమంలో అన్నదాత జ్ఞాపకార్ధంగా కీర్తిశేషులు తాళ్లపల్లి విశ్వనాథం, కీర్తిశేషులు గుండ్లపల్లి శంకర్, కీర్తిశేషులు దార క్రిష్ణ, మరియు అన్నదాతలుగా తాళ్లపల్లి నాగరాజు, గుండ్లపల్లి వంశీకృష్ణ, దార నవీన్, పల్లె ప్రవీణ్, పాకాల యాదమ్మ, మరియు మిట్ట వీరేశ్ ఈ కార్యక్రమం నిర్వహణ చేపట్టారు. మహా అన్నదాన కార్యక్రమంకు యాదగిరిగుట్ట పుర ఛైర్మన్ సుధాహేమెందర్ గౌడ్ ,వైస్ చైర్మన్ కాటం రాజు, వార్డు కౌన్సిలర్ గౌలికార్ అరుణరాజేష్,యాదగిరిగుట్ట బీఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కర్రె వెంకటయ్య, ఆలేరు మాజీ మార్కెట్ చైర్మన్ గడ్డమీద రవీందర్ గౌడ్, మిట్ట వెంకటయ్య, పయ్యావుల శ్రీనివాస్, కొమ్మ గాని రాము, సుధ గాని స్వామి, కౌన్సిలర్లు, పార్టీ నాయకులు,పెద్ద సంఖ్యలో పట్టణ ప్రజలు హాజరయ్యారు.

## మృతుడు తండ రామదాసు కుటుంబానికి ఆర్థిక సహాయం

### -కొరటికల్ గ్రామ కాంగ్రెసు పార్టీ ఆధ్వర్యంలో అందచేత



**తరంగాలు న్యూస్, ఆలేరు ఆర్సీ:**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూర్ (ఎం)మండలం కొరటికల్ గ్రామం మధిర రేకులకుంటలో నివాసం ఉంటున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త తండ రామదాసు మృతి చెందినారు. వారికి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబానికి 5000/-ల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు మామిడి నర్సిరెడ్డి,తాజా మాజీ ఎంపిపి తండ మంగమ్మ శ్రీశైలం గౌడ్, తండ శ్రీశైలం,మాజీ ఎంపిటిసిలు కట్టెకోల హనుమంతు గౌడ్,కందటి అనంత రెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ బొడిగ వెంకటయ్య గౌడ్,కట్టెకోల అబ్బ సాయిలు, వనమాల కృష్ణ, గొడిశాల నారాయణ, శ్రీరాముల ఋషి, మధుగాని బిక్షం, తండ వెంకన్న, కోల వెంకటయ్య, దశరథ, తదితరులు పాల్గొన్నారు.

## మృతుని చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించిన ఉపాధి హామీ పథకం సిబ్బంది

**తరంగాలు న్యూస్, ఆలేరు ఆర్సీ:**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం ఉపాధి హామీ పథకం కార్యాలయం ముందు సంగారెడ్డి జిల్లా వట్పల్లి మండలంలో పని చేస్తున్న ఉపాధి హామీ పథకం కంప్యూటర్ ఆపరేటర్ సాయికిరణ్ బుధవారం రోజు సాయంత్రం రోడ్డు ప్రమాదంలో మరణించారు. మృతుడు సాయికిరణ్ ఆత్మకు శాంతి కలగాలని ఆత్మకూరు(ఎం) మండలం ఉపాధి హామీ సిబ్బంది మరియు ఉపాధి హామీ క్షేత్ర సహాయకులు చిత్ర పటానికి ఘనంగా నివాళులు అర్పించి రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ రమేష్, ఈసీ శ్రీనివాస్, టీఏలు మల్లేష్, శ్రీశైలం, యాదిరెడ్డి, నిర్మల, కంప్యూటర్ ఆపరేటర్ శ్రావణ్ కుమార్, ఉపాధి హామీ క్షేత్ర సహాయకులు ఇస్తారి,సురేష్, సమలత, యాదమ్మ, నర్మద, రేణుక, ధనలక్ష్మి ,శైలజ, శ్రీనివాస్, రవిందర్ రెడ్డి,కిష్టయ్య,రాములు, మల్లేశం,తదితరులు పాల్గొన్నారు.

## వినాయకుడి వద్ద ప్రత్యేక పూజలు చేసిన కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ సంఘపాక సతీష్



**తరంగాలు న్యూస్, ఆలేరు ఆర్సీ:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెర్ల గ్రామం ఎస్సీ కాలనీలో కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ సంఘపాక సతీష్ వారి కుటుంబంతో కలిసి వినాయకుడికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఇక్కడ భక్తులు దేవుడి వద్ద భజనలు మరియు కోలాటాలు చిరుత రామాయణంతో దేవుడి దగ్గర ఆడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సంఘ పాక నరసింహా జయమ్మ కృష్ణవేణి సంఘ పాక శివయ్య ఎల్లమ్మ కొమ్ము రాజు సుచరిత మేడి శ్రీనివాస్ సింధుజ మోత్కూరు శేఖర్ శ్వేత కొమ్ము నరసింహా లక్ష్మి కొమ్ము ధర్మయ్య రంగమ్మ మోత్కూరు నరేందర్ వస్తు పుల మల్లేష్ వస్తుపుల పాపయ్య మంజుల అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్యదర్శులపై పని భారం తగ్గించాలి

### -నేషనల్ హ్యూమన్ రైట్స్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పానుగంటి విష్ణువర్ధన్



**తరంగాలు/ ప్రతినిధి, కేసముద్రం:** జిల్లా వ్యాప్తంగా గ్రామపంచాయతీ కార్యాలయాలలో విధులు నిర్వహిస్తున్నటువంటి గ్రామ పంచాయతీ కార్యదర్శులపై పని ఒత్తిడిని తగ్గించాలని అదేవిధంగా పెండింగ్ బిల్లులను విడుదల చేసే విధంగా తగు చర్యలు తీసుకోవాలని జాతీయ మానవ హక్కుల న్యాయ సేవా సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పానుగంటి విష్ణువర్ధన్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గురువారం కేసముద్రం మండల కేంద్రంలో పత్రిక ప్రకటన విడుదల చేసిన ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో అన్ని శాఖల ప్రభుత్వ ఉద్యోగులందరూ వృత్తినిబద్ధతతో. క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తున్నారని అన్నారు. కానీ పంచాయతీరాజ్ విభాగంలో పనిచేసే పంచాయతీ కార్యదర్శుల పరిస్థితి దయనీయంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామస్థాయిలో అటు ప్రజలకు ఇటు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ అన్ని రకాల పౌర సేవలను అందిస్తున్న పంచాయతీ కార్యదర్శుల సంక్షేమాన్ని విస్మరించే ప్రయత్నాన్ని ప్రజాప్రభుత్వం చేయవద్దని హితవు పలికారు. అదేవిధంగా గత సంవత్సర కాలంగా మాజీ సర్పంచుల పదవీకాలం ముగిసిన నాటినుండి నేటి వరకు ఆయా గ్రామ పంచాయతీలలో పనిచేసే కార్యదర్శులు గ్రామ అభివృద్ధి కోసం వారి స్వంత ఖర్చుల నుండి నిధులను ఖర్చు చేస్తూ గ్రామంలో ప్రజలు ఇబ్బందులు పడకుండా ప్రభుత్వానికి చెడ్డ పేరు రాకుండా కృషి చేస్తున్నారనే విషయాన్ని ప్రజాప్రభుత్వం మరువవద్దని తక్షణమే పెండింగ్ లో ఉన్నటువంటి బిల్లులను విడుదల చేసేలా తగు చర్యలు తీసుకుని పంచాయతీ కార్యదర్శుల సంక్షేమంపై దృష్టి సారించాలని ఆయన కోరారు. అదేవిధంగా జిల్లాలో కొందరు ఉన్నతాధికారుల అత్యుత్సాహం వల్ల ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అలాంటి అధికారుల వల్ల కొందరు పంచాయతీ కార్యదర్శులు ఆత్మహత్యాయత్నాలు చేసుకునే పరిస్థితుల కు దారి తీస్తున్నాయని జిల్లా కలెక్టర్ తక్షణమే ఇలాంటి సమస్యలపై దృష్టి సారించాలని ఆయన ప్రజా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## ఎర్ర వీరునికి ఎర్ర ఎర్రని దండాలు



**తరంగాలు న్యూస్, ఆలేరు ఆర్సీ:** సిపిఎం పార్టీ అఖిల భారత ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి అనారోగ్యంతో మృతి చెందడం చాలా బాధాకరమని వారి మృతికి యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం సిపిఎం పార్టీ మండల కమిటీ తరపున విప్లవ జోహార్లు తెలియజేస్తున్నామని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొలగాని జయరాములు తెలిపారు. గురువారం రోజు సాయంత్రం హాస్పటల్లో చికిత్స పొందుతూ ఊపిరితిత్తుల ఇన్ఫెక్షన్తో మృతి చెందిన సీతారాం ఏచూరి ఎస్ఎఫ్ఐ ఆల్ ఇండియా కార్యదర్శిగా తన పోరాట జీవితం ప్రారంభించి సిపిఎం పార్టీ అఖిలభారత ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతూ భారతదేశంలో సిపిఎం పార్టీ ఎదుగుదలకు అనేక ఉద్యమాలను నిర్మించిన ఎర్రవీరుడని తెలిపారు. తను చదువుకున్న రోజుల నుండి అభ్యుదయ భావాలతో ఉంటూ ఎస్ఎఫ్ఐ సంఘంలో చేరి ఆ సంఘ అభివృద్ధికి విశేషంగా కృషిచేసి తదనంతరం సిపిఎం పార్టీ సభ్యునిగా కొనసాగుతూ అనేక పదవులను అలంకరించి ఆల్ ఇండియా ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించి సిపిఎం పార్టీకి వెన్నుదన్నుగా నిలిచిన సీతారాం ఏచూరి మరణం పార్టీకి ఒక ముందు చూపు గల నాయకుని కోల్పోయినట్టు అయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఏచూరి మరణం పట్ల సిపిఎం పార్టీ మండల కమిటీ సంతాపాన్ని తెలియజేసింది. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు కొల్లూరు ఆంజనేయులు చిన్న బత్తిని రోమన్ నాయకులు వడ్డెబోయిన మహేందర్ వంగపల్లి సాయిలు చెరుకు అనిల్ గోసాంగి పరమేష్ మేడూజూ నరసింహ చారి కట్ల శ్రీనివాస్ బోట్ల మైసయ్య బోల్ల మల్లయ్యతదితరులు సంతాపం తెలిపిన వారిలో ఉన్నారు.

## స్వర భారతి రజతోత్సవంలో పాల్గొన్న
# ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య







**తరంగాలు న్యూస్, ఆలేరు ఆర్సీ:** యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండల కేంద్రంలోని స్వర భారతి రజతోత్సవంలో గురువారం రోజు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొన్నారు. స్వర భారతి,పిలుపు,సంస్థ సభ్యులు నిర్వాహకులు, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం స్వర భారతి పిలుపు సంస్థ వారు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకి శాలువతో సన్మానం చేసి స్వరభారతి 25 సంవత్సరాల దీపికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ స్వర భారతి సంస్థకు ప్రభుత్వం నుంచి అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామన్నారు. మహిళా అంటేనే ఒక శక్తి అన్నారు. మహిళలు అనుకుంటే దేనినైనా సాధిస్తారని అన్నారు. మహిళలు వారి కాళ్ళ మీద వారు నిలబడి కుటుంబాన్ని పోషించే స్థితికి రావాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏ పథకం తీసుకున్న మొదటగా మహిళలకు సంబంధించిన పథకాలు అమలు చేశారని అన్నారు. ఈ ప్రభుత్వం ద్వారా ఇప్పటికీ మహిళలు ఉచిత బస్సు సౌకర్యాన్ని వినియోగించు కుంటున్నారని తెలిపారు. ఈ ప్రభుత్వం ద్వారా మహిళా సంఘాలకు స్వయం శక్తి సంఘాలకు రుణాలు అందిస్తామన్నారు. ఈ స్వర భారతి మధ్య,పేద తరగతి మహిళల జీవితాల్లో గణనీయమైన మార్పుకు దోహదం చేస్తుందన్నారు. మహిళలలో సమిష్టితత్వం భాగస్వామ్యం పెంపుదల పాలన సామర్థ్యాలను ప్రోత్సహించడం ఆర్థిక స్వేచ్ఛపై దృష్టి పెట్టడం వంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సంస్థ ద్వారా పరస్పర సహాయ సహకారాలను అందించుకోవడం పొదుపు పరపతి ద్వారా ఆర్థిక స్వలంబన సాధించడం మహిళల సమస్యలను గుర్తించడం పరిష్కారం కోసం ప్రయత్నించడం లాంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.

## సహారా అపార్ట్మెంట్లో వినాయక చవితి దశమ వార్షికోత్సవాలు



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి** మిర్యాలగూడ పట్టణంలోని సీతారాంపురం సహారా అపార్ట్మెంట్లో వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు కమిటీ అధ్యక్షులు కార్యదర్శులు చేపూరి నాగరాజు, గుండా రామ్మూర్తి తెలిపారు.ప్రతి సంవత్సరము వినాయక చవితి నవరాత్రి దశమ వార్షికోత్సవ ఉత్సవాలను సహారా అపార్ట్మెంట్లోని కుటుంబ సభ్యుల సహకారంతో అత్యంత భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహిస్తున్నామన్నారు. అలాగే నవరాత్రి ఉత్సవాలు చివరి రోజున సుమారు 1000 మందికి సామూహిక అన్నదాన వితరణ కార్యక్రమాన్ని కూడా నిర్వహిన్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కొండూరు రంగయ్య, కక్కినేని భాస్కర్ రావు, గుడిపాటి ప్రకాష్, గూడ ఆంజనేయులు, గుండా గోపయ్య, పోలిశెట్టి యల్లయ్య, చీదెళ్ల హరి ప్రసాద్, బ్రహ్మదేవర శ్రీనివాస్, కందూరి గంగాధర్, బానోతు సైదా నాయక్, రాంబాబు, ఓరుగంటి సత్యనారాయణ, టంగుటూరి రాజారాం తదితరులు పాల్గొన్నారు.

## సికిందర్ నగర్ గ్రామప్రజల సమస్యకు పరిష్కారం చూపిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య





**తరంగాలు న్యూస్, ఆలేరు ఆర్సీ:** యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం సికిందర్ నగర్ గ్రామంలో గ్రామస్తులంతా భూ సమస్యతో ఇబ్బంది పడుతున్నట్లు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యని కలసి తమ సమస్యను తెలిపారు. దీంతో బుధవారం రోజు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సికిందర్ నగర్ గ్రామంలో అధికారులు,గ్రామస్తుల మధ్య క్షేత్రస్థాయిలో భూ సమస్యకు సంబంధించిన అంశం పై విచారణ చేపట్టడం జరిగింది. ఈ అంశాన్ని ఉన్నత అధికారులకు తెలిపి వెంటనే ఈ సమస్యను పరిష్కరించాలన్నారు. దీంతో 24గంటల్లో అధికారులు అక్రమ పౌతిని రద్దు చేయడంతో మోటకొండూరు మండలం సికిందర్ నగర్ గ్రామ ప్రజలకు ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అండగా నిలిచాడు.

## వనమహోత్సవం ఉపాధి హామీ పనులపైన సమీక్ష సమావేశం





**తరంగాలు న్యూస్, ఆలేరు ఆర్సీ:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం గురువారం రోజు మండల పరిషత్ కార్యాలయంలో వనమాహోత్సవ కార్యక్రమం పైన, ఉపాధి హామీ పనుల పైన సమీక్షా సమావేశం నిర్వహించిన ఎంపీడీఓ రాములు నాయక్.వారు మాట్లాడుతూ నాటిన ప్రతి మొక్క సంరక్షణ చర్యలు చేపట్టాలని కార్యదర్శులకి, ఫీల్డ్ అసిస్టెంట్ కి ఆదేశాలు ఇచ్చారు. గ్రామాలలో పారిశుధ్య పనులు రెగ్యులర్ గా చేయించాలని ఆదేశించారు. ఈ సమావేశం లో ఏపీఓ బి రమేష్,ఈసీ ఎస్ శ్రీనివాస్, ఉపాధి హామీ టీఏలు ఎ మల్లేష్, డి శ్రీశైలం, జె యాదిరెడ్డి, డి నిర్మల, కంప్యూటర్ ఆపరేటర్ బి శ్రావణ్ కుమార్,సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్ లు పాల్గొన్నారు.

# హెచ్ఐవి ఎయిడ్స్ పై విస్తృత ప్రచారం.

**తరంగాలు/ ప్రతినిధి, కేసముద్రం:**
రాష్ట్ర నలుమూలల ప్రతి ఒక్క పౌరులు ఎయిడ్స్ పట్ల పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలని తెలుపుతూ సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గురువారం తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ మండలి సహకారంతో దిశ ములుగు ఆదేశాల మేరకు మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండల కేంద్రంలోని స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డ్ హమాలీలతో, మండల ఆశ వర్కర్ డే సందర్భంగా సంస్థ ప్రాజెక్టు మేనేజర్ శాంతరాజ్, అధ్యక్షతన అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. హెచ్ఐవి ఎయిడ్స్ పై అపోహలు తొలగిపోవాలని, ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్ష



చూపకూడదని వివరించారు. తగు జాగ్రత్తలు పాటించకపోతే హెచ్ఐవి ఎవరికైనా సోకవచ్చునని, మన స్థితి మనకు తెలుసుకోవాలంటే స్థానికంగా ఉన్న ప్రభుత్వ ఆసుపత్రులలో ఉచితంగా హెచ్ఐవి నిర్ధారణ పరీక్షలు చేసుకోవాలని తెలిపారు. సలహాలు, సూచనలకు 1097 టోల్ ఫ్రీ నెంబర్ ఫోన్ ద్వారా తెలుసుకోవచ్చు, మీ వివరాలు అత్యంత గోప్యంగా ఉంచబడతాయి. ఎయిడ్స్ పై రాష్ట్ర వ్యాప్తంగా విస్తృత ప్రచారంలో భాగంగానే ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ ప్రత్యేక కార్యదర్శి అమర లింగేశ్వరరావు, కార్యదర్శి రాజేంద్ర ప్రసాద్, డి పి ఎం రవీందర్ రావు, డా. శ్రావణ్ కుమార్, డా. లంబి కిషన్, పురుషోత్తం, సంస్థ సిబ్బంది అవుట్ రిచ్ వర్కర్ రమాదేవి, సరోజ, జ్యోతి, చిట్టెమ్మ, శశిధర్ లు, మండల ఆశావర్కర్లు, హమాలీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాద బీమా పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

### -నందరాం పల్లె బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ రాజారాం

**తరంగాలు/ఉమ్మడి అదిలాబాద్ జిల్లా ప్రతినిధి:**



తపాలా శాఖ ద్వారా ప్రవేశపెట్టిన ప్రమాద భీమా పథకాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోటపల్లి సబ్ పోస్ట్ కార్యాలయం పరిధిలోని నందరాం పల్లె బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ రాజారాం తెలిపారు. ఈ సందర్భంగా రాజారాం మాట్లాడుతూ భారత ప్రభుత్వం తపాల శాఖ ద్వారా సామాన్య కుటుంబాల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన ప్రమాద బీమా పథకాలైన టాటా ఏఐజి, స్టార్ హెల్త్ నీవా బుపా, ఆదిత్య బిర్లా, క్యాపిటల్, బజాజ్ అలెంజ్, మరియు గ్రామీణ తపాల బీమా, అటల్ పెన్షన్ యోజన మొదలగు పథకాల గురించి ప్రజలకు వివరించి ప్రజలు ఇలాంటి ప్రమాద బీమా పథకాలను చేయించుకునేలా వారిని చైతన్య పరచడం జరుగుతుందన్నారు. ఇదేవిధంగా మాపై అధికారుల సూచనలు,సలహాలు తీసుకొని మా బ్రాంచ్ పోస్ట్ పరిధిలో ఉన్న ప్రజలకు అందేలా కృషి చేయడం జరుగుతుందని తెలిపారు.

## వెనకబడిన విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ అందించాలి

### -డి ఇ ఓ. రాజేశ్వరరావు

**తరంగాలు /ప్రతినిధి, కేసముద్రం:**



జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెనుగొండను జిల్లా విద్యాశాఖ అధికారి వి.రాజేశ్వరరావు ఆకస్మికంగా తనిఖీచేశారు .ఈసందర్భంగాఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ , రానున్న పదవ తరగతి పరీక్షలలో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు.దీనికిప్రతి ఉపాధ్యాయుడు ప్రణాళికలు రూపొందించుకొని అభ్యసనంలో వెనుకబడిన విద్యార్థులను దత్తత తీసుకొని ఇప్పటినుండి వారికి ప్రత్యేక శిక్షణ అందించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏ సి జి ఈ మందుల శ్రీరాములు పాఠశాల ప్రధానోపాధ్యాయులు యాదగిరి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# వరద బాధితులకు దుస్తువులు పంపిణీ.





### -కారుణ్యమూర్తి వారి అధ్వర్యంలో కరుణగిరి వరదబాధితులకు అందజేత..

**తరంగాలు/ఖమ్మం రూరల్:**
కారుణ్యమూర్తి రెడీమేడ్స్ కల్లూరు వారి సహకారంతో పే బ్యాక్ టు ది సొసైటీ ఆధ్వర్యంలో కరుణగిరి రాజీవ్ గృహకల్ప వరద బాధితులకు చీరలు, డ్రెస్లు,పంపిణీ చేశారు.సత్తుపల్లి శాసనసభ్యులు మట్టా రాగమయి దయానంద్ ఆదేశాలతో ఖమ్మం నగరం వరద తాకిడికి గురైన కరుణగిరి రాజీవ్ గృహకల్ప మున్నేరు వరద బాధితులకు సిరో మాలంకర క్యాథలిక్ చర్చ్ కల్లూరు మిషన్ కారుణ్యమూర్తి రెడీమేడ్స్ ఉబ్బన రాంబాబు వారి సహాయ సహకారంతో ఖమ్మం కరుణగిరి రాజీవ్ గృహకల్ప వరద బాధితులకు పే బ్యాక్ టు ది సొసైటీ వారి ఆధ్వర్యంలో బట్టలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమం పే బ్యాక్ టు ది సొసైటీ వ్యవస్థాపకులు జంగం లక్ష్మణరావు , ప్రముఖ హైకోర్టు న్యాయవాది పల్లా రాజశేఖర్ కారుణ్యమూర్తి రేడిమెడ్స్ దాత ఉబ్బన రాంబాబు పాల్గొని మాట్లాడుతూ వరద బాధితులు కష్టకాలంలో ఉన్నప్పుడు వారిని ఆదుకోవడంలో మానవతా దృక్పథంతో సేవ చేసే అవకాశం కలిగిందని ముంపుకు గురైన బాధితులకు వస్త్రములు పంపిణీ చేయడం చాలా అభినందనీయమని అన్నారు.ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం సహాయం చేసే గుణం కలిగి ఉండడం కారుణ్యమూర్తి సంస్థ నిర్వాహకులను అభినందించారు.ఈ కార్యక్రమంలో వరద బాధితులకు 250 మందికి దుస్తులు చీరెలు , షర్ట్స్ , పంజాబీ డ్రెస్ లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జంగం నరసింహారావు , యూట్యూబ్ ఛానల్ రాసుకో సాంబ,బొల్లం ఉపేందర్ , ఉబ్బన రమేష్,కాశీమల్ల వెంకటేశ్వర్లు (మున్నాబాయ్), రిపోర్టర్స్ పప్పుల వేణుగోపాల్ , పాగ యోనా , దామల్ల సత్యం , నాగరాజు తదితరులు పాల్గొన్నారు .

# సీతారాం ఏచూరి మరణం భారతదేశ కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని నష్టం

**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**
సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి మాజీ రాజ్యసభ సభ్యులు సీతారాం ఏచూరి మరణం దేశ కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని నష్టమని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి,ఐఎఫ్ట్ యూ జిల్లా నాయకులు శీలం స్వామి లు అన్నారు.మండల కేంద్రంలో సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం వారు మాట్లాడుతూ సీతారాం ఏచూరి మరణం సిపిఎం ఉద్యమానికే కాకుండా దేశ కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని నష్టమని అన్నారు దేశాన్ని పట్టి పీడిస్తున్న మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడుతూ కమ్యూనిస్టు పార్టీలను ఐక్యం చేసిన గొప్ప నాయకుడని అన్నారు



గత 40 సంవత్సరాల నుండి దేశ రాజకీయాల్లో విద్యార్థి ఉద్యమాల నుండి మొదలుకొని యువజన,కార్మిక ప్రజా పోరాటాల్లో కీలక పాత్ర పోషించారని దేశం ఒక సామాజికవేత్తను కోల్పోయిందని అన్నారు.రాజ్యసభ సభ్యులుగా దేశవ్యాప్తంగా ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై పోరాడి కేంద్ర బిజెపి ప్రభుత్వాన్ని మెడలు వంచడంలో కీలక పాత్ర పోషించిన గొప్ప నాయకున్ని కోల్పోవడం ప్రజలకు, ప్రజాస్వామిక వాదులకు, కమ్యూనిస్టు పార్టీలకు తీరని లోటని ఆయన ఆశయ మార్గంలో మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడాలని అప్పుడే ఆయన ఆశయాలను సాధించిన వారమవుతామని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి గర్దాసు నరసింహ,సహాయ కార్యదర్శి ధ్యానబోయిన యాదగిరి,నాయకులు వేములలక్ష్మయ్య, చింతలనర్సింహ,పోలేపాక గణేష్,బత్తుల వెంకటేశం, సీఐటీయూ పట్టణ నాయకులు సింగారపు వెంకటేశం, ఈతాప శ్రీనివాస్, మేకల మల్లేశం, ఎస్ఎఫ్ఐ పట్టణ కార్యదర్శి మైసోళ్లనరేందర్, సాయికుమార్,వంశీ తదితరులు పాల్గొన్నారు.

## పోషన్ మహోత్సవానికి హాజరైన మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి



**తరంగాలు న్యూస్, ఆలేరు ఆర్సీ:**



యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మున్సిపాలిటీలో గురువారం రోజు పోషన్ మహోత్సవాన్ని పురస్కరించుకొని భువనగిరి మున్సిపల్ చైర్మన్ పోతాంశెట్టి వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా హాజరై వారు మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు, పిల్లల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకొని బలవర్ధకమైన పౌష్టికాహారం అందించాలన్నారు. సెప్టెంబరు నెల మొత్తం జరిగే పోషణ మాసోత్సవ కార్యక్రమాలు షెడ్యూల్ ప్రకారం చేపట్టాలని, కార్యక్రమాలను విజయవంతం చేయాలని సంబంధిత అధికారులు సమిష్టిగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమానికి కౌన్సిలర్ పంగ రెక్కస్వామి హాజరయ్యారు. ఈ సందర్భంగా గర్భిణీలకు పండ్లు, పూలు అందజేసి ఆశీర్వదించారు. మాట్లాడుతూ మహిళలు, శిశువుల సంపూర్ణ ఆరోగ్యం కోసం తెలంగాణ ప్రభుత్వం ఆరోగ్యలక్ష్మి పథకం ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. గర్భిణీలు మంచి పోషక విలువలతో కూడిన ఆహారం తీసుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో సీడిపిఓ నాగలష్మి సుజాత బలరాం కౌన్సిలర్ విజయ్ కౌన్సిలర్ విజయ్ లక్ష్మి కౌన్సిలర్ జనగాం కవిత కౌన్సిలర్ ఇట్టబోయిన సబిత మరియు ఆర్పీలు, ఆయాలు గర్భిణీ స్త్రీలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఆది దేవుడికి అబలల మండపం అండగా నిలిచిన సమ్మన్న



**తరంగాలు /ప్రతినిధి, కేసముద్రం:**



ఆపదొస్తే ఆదుకునే ఆదిదేవుడికి ఆ అబలలు మండపం ఏర్పాటు చేశారు.. ఎల్లప్పుడూ అభయమిచ్చే దేవుడిచ్చిన చిలువేరు సమ్మన్న ను అతిథిగా పిలిచారు...ఈ అపూర్వ సంఘటన కేసముద్రం మండలం విలేజీ కేసముద్రంలో గురువారం చోటు చేసుకుంది.ఇక్కడ గత 4 ఏళ్ళు గా మహిళలే ఏకమై వినాయక మండపాన్ని ఏర్పాటు చేయడమే కాకుండా నిత్యం ప్రత్యేక పూజలతో పాటు అన్నదానం నిర్వహిస్తున్నారు.వీరికి చేయూతగా సమ్మిగౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు చిలువేరు సమ్మయ్యగౌడ్ నిలుస్తున్నారు. నవరాత్రి ఉత్చవాలకు వినాయక విగ్రహ దాతగా..నైవేద్య పులిహోర ధాత గా వారికి సహకరిస్తున్నారు...ఈ క్రమంలో గురువారం ప్రత్యేక అతిథిగా సమ్మయ్యగౌడ్ను పిలిచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాకు అండగా మహాగణపతి ఉన్నాడు.. అభయమిచ్చే మా అన్న సమ్మన్న ఉన్నాడు.. అందుకే మేమంతా కలిసి మండపాలు ఏర్పాటు చేశామని ఆ మహిళలు మనో నిబ్బరంతో సమాధానమిస్తున్నారు.. వినాయకుడిని కొలిస్తే విశ్వాన్ని కొలిచినట్లే.. అనే మాటను తూచా తప్పకుండా పాటిస్తున్నారు..ఈ సందర్భంగా గణనాధుని పూజలో పాల్గొనే అవకాశన్ని కల్పించిన విలేజి కేసముద్రం ఆడబిడ్డలకు సమ్మిగౌడ్ చిలువేరు ధన్యవాదములు తెలియజేసారు.

## వలిగొండ ఎస్సై యుగంధర్ గౌడ్ కు సన్మానం



**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పోలీస్ స్టేషన్ కు ఇటీవల బదిలీపై వచ్చిన ఎస్ఐ యుగంధర్ గౌడ్ కు మండల పరిధిలోని వెలువర్తి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పిట్టల గణేష్ ఆధ్వర్యంలో ముదిరాజ్ సంఘం సభ్యులు శాలువాతో ఘన సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో బత్తెపు శేఖర్,నిమ్మల శేఖర్,మారబోయిన అంజయ్య, మారబోయిన పరుశురాం,గుర్రాల రాములు,పిట్టల కుమార్,బుంగమట్ల వెంకటేష్, మారబోయిన మత్స్యగిరి,నిమ్మల ప్రసాద్,చెవ్వ నాగరాజు,నిమ్మల సురేష్,నిమ్మల నవీన్, చెవ్వ శివ, బొల్లెబోయిన వంశీ తదితరులు పాల్గొన్నారు.

## పి హెచ్ సి ని సందర్శించిన డి ఎం హెచ్ ఓ



**తరంగాలు /ప్రతినిధి, కేసముద్రం:**
గురువారం కేసముద్రం మండల కేంద్రంలోని పి హెచ్ సి ని డి ఎం హెచ్ ఓ జి.మురళీధర్,ఆశ డే సందర్భంగా సందర్శించారు , దానిలో బాగంగా తల్లి పాల ప్రాముఖ్యత, సీజనల్ వ్యాధులు మరియు సాధారణ డెలివిరి కార్యక్రమాల అభివృధి గురించి సూచనలు ఇవ్వటం జరిగింది, అలాగే డి వై, డి పి ఎం ఓ మాట్లాడుతూ బ్రుణహత్యాల గురించి వివరించి దానిని నివారించే విధంగా చర్యలు తీసుకోవలని ఆశ డే లొ వివరించటం జరిగింది. ఈ కార్య క్రమం లో డి పి ఎం ఓ కొప్పు ప్రసాద్, డి పి ఎం ఓ రవీందర్ హెచ్ ఈ రాజు, పురుషోత్తం , పి హెచ్ సి వైద్యాధికారి డాక్టర్. నంబి కిషోర్ . డాక్టర్ శ్రవణ్ , నర్సింగ్ ఆఫీసర్, ప్రియాంక , ఎన్ జనార్ధన్ చారి,ఎం పి హెచ్ ఎస్ పాల్గొనటం జరిగింది.

# గణేశ్ నిమర్జనమునకు పకడ్బందీ చర్యలు

**-సి.సి కెమెరాల పర్యవేక్షణ లొ గణేష్ శోభయాత్ర .**
**-జిల్లా వ్యాప్తంగా 1706 గణేష్ విగ్రహాల ఏర్పాటు**
**-ఇటీవల కురిసిన వర్షాలకు ఉదృతంగా ప్రవహిస్తున్న వాగులు, చెరువులు**
**-కమిటీ సభ్యులు తగు జాగ్రత్తలు పాటించాలి**
**-జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్ ఐపీఎస్**



**తరంగాలు/ ప్రతినిధి, కేసముద్రం :**
గణేశ్ నిమర్జనమునకు పకడ్బందీ చర్యలను చేపట్టామని, అందరూ ప్రశాంత నిమర్జనమునకు ప్రజలు సహకరించాలని జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్ ఐపీఎస్ కోరారు.పోలీసు వారి యొక్క సూచనలకు అనుగుణముగా నిర్వాహకులు, ఉత్సవ కమిటీ సభ్యులు నడుచుకొని ప్రశాంతముగా నిమర్జనం పూర్తి అయ్యేలా సహాయ సహకారాలు అందించాలని కోరారు.నిమర్జనం అంతయు ప్రశాంత వాతావరణం లో పూర్తి అయ్యేలా భద్రత పరమైన అన్ని చర్యలను చేపట్టామని, అవసరమైన ప్రాంతాలలో సిసి కెమెరాలను ఏర్పాటు చేశామన్నారు,స్థానిక గజ ఈతగాళ్లు ను నిమర్జన ప్రాంతములో అందుబాటులో ఉంచమని, శోభాయాత్ర వెళ్ళేమార్గం లో ఇతర శాఖ ల యొక్క సమన్వయము తో ఎటువంటి అవాంతరములు తలెత్తకుండా పటిష్టమైన చర్యలను తీసుకుంటున్నామని తెలిపారు.నిమజ్జనం సందర్భంగా డీజే లు, సౌండ్ సిస్టంలు,బాణాసంచా కాల్చడం వంటివి చేయరాదని తెలిపారు.ముఖ్యంగా యువకులు నిమజ్జనం సమయంలో సంయమనం పాటించాలని ఊర్లలోని పెద్దలు పిల్లలకు తెలియజేసి ఆదర్శంగా నిలవాలని తెలిపారు.చట్టాన్ని ప్రతి ఒక్కరూ గౌరవించాలని, చట్టానికి లోబడి నడుచుకోవాలని తెలిపారు. చట్టానికి విరుద్ధంగా ఎవరైనా ప్రవర్తించిన వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.వినాయక నిమజ్జను శాంతియుతంగా, సామరస్యంగా జరుపుకోవాలని అందుకు ప్రజలు పూర్తిగా పోలీసు వారికి సహకారం అందించాలని కోరారు.

## నవ యంగ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదానం



**తరంగాలు/వరంగల్ జిల్లా ప్రతినిధి:**
33 వ డివిజన్ లో నవయంగ్ యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న గణపతి నవరాత్రి ఉత్సవంలో భాగంగా గురువారం రోజు నవ యంగ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దాతలు గోపి, భాస్కర్ అన్న ప్రసాద వితరణ నిర్వహించారు.ఇట్టి కార్యక్రమంలో ముఖ్యఅతిధి గా రిటైర్డ్ అబ్కారి సిఐ, అండర్ రైల్వే గేట్ జె ఏ సి కన్వినర్ దిడ్డి నరేందర్ అన్నదాన కార్యక్రమం లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఆడుప అవినాశ్,ప్రసాద్, శరత్,శ్రీకాంత్, అనిల్, మహిమూద్, పాల్గొన్నారు.



## ఖమ్మం మున్నేరు వరద బాధితులలకు ఆదుకుంటున్న


**-ఎన్టీఆర్ ఫ్యాన్స్ అసోసియేషన్ అభిమానులు**





**తరంగాలు/పాలేరు ఆర్సి:-**
ఖమ్మం కరుణగిరి రోడ్ నెంబర్ 4 లో 200 కుటుంబాలకు బెడ్ షీట్ లు అలాగే 5 రోజులకి సరిపడా కూరగాయలు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో కూసుమంచి మండల ఎన్టీఆర్ ఫ్యాన్స్ అధ్యక్షుడు అయితగాని నవీన్ గౌడ్, అలాగే నేల కొండపల్లి అధ్యక్షుడు జి.వి. ఆర్ కూసుమంచి మండల ఎన్టీఆర్ అభిమానులు నేలకొండపల్లి మండల ఎన్టీఆర్ అభిమానులు పాల్గొని ఈ కార్యక్రమాని , అడపా శివ, భాస్కర్ రావు, సతీష్, శ్రీకాంత్, సాయి, బద్రి, కుమ్మరిగుంట్ల ప్రసన్న, అయితగాని సైదులు, అంబాల వెంకటేష్, అయితగాని ముఖేష్, సుద్దాల నవీన్, కుమ్మరకుంట్ల కృష్ణ, బాధితులకు మేమున్న మీకేం కాదు అధైర్య పడకూడదు అని ఎన్టీఆర్ ఫ్యాన్స్ అభిమానులు చెప్పారు అలాగే ఈనెల 27వ తారీకు జూనియర్ ఎన్టీఆర్ సినిమా దేవర మంచి విజయం సాధించాలని ఎన్టీఆర్ అభిమానులకు పిలుపునివ్వడం జరిగింది

## మేకలకు ఆహారంగా మారిన వనమహోత్సవం మొక్కలు



**తరంగాలు, భువనగిరి నియోజకవర్గం:**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షులు గజరాజు కాశీనాథ్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ భువనగిరి మోత్కూర్ మెయిన్ రోడ్డుకు ఇరువైపులా ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారంలో భాగంగా నాటిన చెట్లను మేకలు మేస్తుంటే పర్యవేక్షణ కరువై హరితహారంలో పెట్టిన చెట్లు పెరిగే క్రమంలో మేకలకు ఆహారంగా మారుతున్న తీరు చూస్తుంటే ప్రభుత్వ ధనం ఎంత వృధా అవుతుందో అర్థం చేసుకోవాలి అని అన్నారు . ప్రభుత్వం భవిష్యత్ తరాలను దృష్టిలో ఉంచుకుని చెట్లను పెంచాలి అని చెప్తుంటే ప్రత్యేక అధికారుల పాలనలో పెరిగిన చెట్లు మేకలకు ఆహారంగా మారుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు . ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వెంటనే చెట్లను కాపాడాలని కోరారు . అధికారులు స్పందించక పోతే ఇట్టి విషయాన్ని బిజెపి ఆధ్వర్యంలో కలెక్టర్ దృష్టికి తీసుకొని పోతామని అన్నారు .

# దేశం గొప్ప సెక్యులర్ రాజకీయ వేత్తను కోల్పోయింది

**-వామపక్ష ఉద్యమానికి తీరని లోటు**
**-ఏచూరీ కి సిపిఎం హనుమకొండ జిల్లా కమిటీ నివాళులు**



**తరంగాలు/హన్మకొండ ప్రతినిధి**
ఢిల్లీ లోని ఎయిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ తుదిశ్వస విడిచిన కామ్రేడ్ సీతారాం ఏచూరీ మరణం భారత దేశ రాజకీయాలకు,కమ్యూనిస్ట్ ఉద్యమానికి తీరని లోటు అని సిపిఎం జిల్లా కార్యదర్శి బోట్ల చక్రపాణి అన్నారు.సీతారాం ఏచూరి మరణ వార్త విని పార్టీ శ్రేణులు తీవ్ర దిగ్భ్రాంతి కి లోనయ్యారు.పార్టీ జిల్లా కార్యాలయం తో పాటు వివిధ ఏరియాలలో ఉన్నటువంటి పార్టీ జెండాలను అవనతనం చేసారు. అనంతరం ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పింహెచారు.ఈ సందర్బంగా సిపిఎం జిల్లా కార్యదర్శి బోట్ల చక్రపాణి మాట్లాడుతో... విద్యార్థి దశ నుండి రాజకీయాలకు ఆకర్షితుడై జేఎన్టీయూ లో అర్థశాస్త్రం లో గోల్డమెడల్ సాధించి, పి హెచ్ డి ని చేస్తున్న కాలంలో ఎమర్జెన్సీ కి వ్యతిరేకంగా పోరాడి చదువుకు స్వస్తి పలికి కమ్యూనిస్ట్ ఉద్యమంలో నాటి నుండి నేటి వరకు అనేక స్థాయిలలో పని చేసి జాతీయ ప్రధాన కార్యదర్శి గా కొనసాగుతున్నారు. రాజ్యసభ లో 12 సంవత్సరాల పాటు ఉండి ఉత్తమ పార్లమెంటేరియన్ గా దేశానికి సేవలందించిన గొప్ప నాయకుడు ఏచూరీ అని చక్రపాణి కొనియాడారు. నేపాల్ లో మావోయిస్టులతో చర్చలు జరిపి ప్రచండ నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడడానికి కీలక పాత్ర పోషించారు.అలాగే పార్టీ ఉద్యమానికి ఎనలేని సేవలు చేసారు.పార్టీ లోని క్యాడర్ చైతన్యానికి,సమాజ పురోగమనానికి అనేక అంశాలపై పుస్తకాలూ విరివిగా వ్రాశారన్నారు. ఈ మధ్య కాలంలో హనుమకొండ, వరంగల్ జిల్లా లో జరిగిన భూపోరాటాలకు,రాష్ట్ర కమిటీ సమావేశాల సందర్బంగా రాష్ట్ర పార్టీ నిర్వహించిన జనచైతన్య యాత్ర ప్రారంభానికి,కాకతీయ యూనివర్సిటీ లో నిర్వహించిన సెమినార్ కి సీతారాం ఏచూరి హాజరైనారు.ఇక్కడ జరిగే ఉద్యమాలకు తన తోడ్పాటును అందించారు.ఆయన ఆశయ సాధన కోసం ఉద్యమించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సారంపెల్లి వాసుదేవరెడ్డి,ఎం.చుక్కయ్య,జిల్లా కమిటీ సభ్యులు రాగుల రమేష్,గొడుగు వెంకట్, కాడబోయిన లింగయ్య,జిల్లా నాయకులు వాంకుడోతు వీరన్న, మంద సంపత్,టి.సీతారాం, కుక్కమూడి రవీందర్, కే.కుమారస్వామి,వల్లెపు రాజు, కారు ఉపేందర్,మంద మల్లేశం, స్టాలిన్, ఎం.రమాదేవి,సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## భువనగిరిలో రేమాండ్స్ వస్త్రాల షోరూం 5వ వార్షికోత్సవంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



**తరంగాలు న్యూస్, ఆలేరు ఆర్సి:**
యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని రేమండ్స్ ఎస్ జి ఎం వస్త్రాలయ షోరూం ఐదవ వార్షికోత్సవం వేడుకలో ముఖ్య అతిథిలుగా ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య,భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పోత్నక్ ప్రమోద్ కుమార్, తంగేళ్లపల్లి రవికుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ హాజరయ్యారు. ఐదవ వార్షికోత్సవం పురస్కరించుకొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రజలతో పాటు వివిధ ప్రాంతాల ప్రజలకు పండుగలకు శుభాకార్యములకు బ్రాండెడ్ కంపెనీకి చెందిన రేమండ్స్ ఎజీఎం ఉత్పత్తుల వస్త్రాలను మరియు మహిళలకు అన్ని వర్గాల ప్రజలకు ఒకే చోట అన్ని రకాల వస్త్రాలు ఒకే షో రూమ్ లో అమ్మకాలతో ప్రజలకు సరసమైన ధరలకు అందిస్తున్న యజమాన్యాన్ని అభినందించారు. గతంలో ఈ ప్రాంతంలో బ్రాండెడ్ కంపెనీ వస్త్రాలు కొనుగోలు కోసం హైదరాబాద్, సికింద్రాబాద్ ఇతర ప్రాంతాలకు ప్రజలు వెళ్లేవారని అలాంటి లోటును తీర్చిన యాజమాన్యం ప్రజలకు మరింతగా నాణ్యమైన సేవలు అందించి ప్రజల విశ్వాసము నమ్మకం పెంపొందించుకోవాలని వ్యాపార దృక్పథంతో కాకుండా సేవా దృక్పథంతో సేవలందించి ప్రజలకు సేవలు అందించాలని కోరారు. భువనగిరి పట్టణంలో మెయిన్ రోడ్ లో నిర్వహిస్తున్న పదవ షోరూం రేమండ్స్ ఎస్ జి ఎం వస్త్రాలయం పదవ బ్రాంచ్ 5వ వార్షికోత్సవం జరుపుకోవడం అభినందనీయమని అన్నారు. భవిష్యత్తులో వస్త్ర రంగంలో వ్యాపారాన్ని విస్తరించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ వస్త్ర వ్యాపారి రాచమల్ల వినోద్, సోమ రామ కృష్ణ, కోక్కలకొండ శ్రీనివాస్, కే శ్రీనివాస్, పి సురేష్, గిరీష్, ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

# గణపతి నిమర్జనం శాంతి యుతంగా జరుపుకోవాలి

**-తొర్రూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కే.జగదీష్**




**తరంగాలు/తొర్రూరు**
గణపతి నిమర్జనం శాంతియుతంగా జరుపుకోవాలని తొర్రూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ కే. జగదీష్ గురువారం నిర్వహించిన గణేష్ నవరాత్రుల నిర్వాహన కమిటీ సభ్యులతో తొర్రూరు సర్కిల్ పోలీస్ స్టేషన్ పరిధిలో అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ గణపతి నవరాత్రి ఉత్సవాలకు డీజే, సౌండ్ సిస్టమ్స్ ఉపయోగించకూడదని అన్నారు.అదే విధంగా ఏలాంటి గొడవలు,కొట్టుకోవడం,మేము అంటే మేము అనే విధంగా చేయకుండా, శాంతియుతంగా జరుపుకోవాలని అన్నారు. గణపతి నిమర్జనం అందరూ ఒకేసారి 16వ తారీఖున నిమర్జనం చేయాలని రేప్,ఎల్లుండి అని చెప్పకుండా అందరూ ఒకే రోజు వేయాలని అన్నారు. యువత గంజాయి, డ్రగ్స్, సిగరెట్స్, మద్యం లాంటి వాటికి దూరంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు ఎస్ ఐ కే.జగదీష్, దంతాలపల్లి ఎస్ ఐ పిల్లల రాజు, నెల్లికుదురు ఎస్ ఐ రమేష్, పెద్దవంగర ఎస్ ఐ క్రాంతి కిరణ్, నరసింహుల పేట ఎస్ ఐ సురేష్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కీటక జనిత వ్యాధులను నియంత్రించాలి

**-జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కాజీపేట వెంకటరమణ**



**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**

వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కాజీపేట వెంకటరమణ జిల్లాలోని డిప్యూటీ డిఎం & హెచ్వోలు, ప్రోగ్రాం ఆఫీసర్లు,అన్ని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు,గ్రామీణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు,ఎం ఎల్ హెచ్ పి లు,సబ్ యూనిట్ ఆఫీసర్లతో జూమ్ మీటింగ్ ద్వారా కీటక జనిత వ్యాధులు,సీజనల్ వ్యాధులపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా డిఎం & హెచ్ ఓ జిల్లాలోని డివిజన్ల వారీగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వారిగా నమోదైన డెంగ్యూ కేసుల వివరాలు తెలుసుకొని వారు చేపరుచున్న డెంగ్యూ వ్యాధి నివారణ కార్యక్రమాలను సమీపించారు.ప్రస్తుతం జిల్లాలోని నర్సంపేట డివిజన్ లో డెంగ్యూ వ్యాధి తీవ్రత ఎక్కువగా ఉన్నందున సంబందిత ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, వైద్య సిబ్బంది, మున్సిపల్ మరియు గ్రామపంచాయతీ సిబ్బందితో సమన్వయం చేసుకొని డెంగ్యూ వ్యాధి ప్రభావిత ప్రాంతాలలో యాంటీ లార్వల్ ఆపరేషన్ చేపట్టాలని,ఇండ్ల లోపల పైరిత్రిమ్ స్పే స్ప్రే చేయించాలని ఆదేశించారు.జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు వైద్య సిబ్బంది చే ఇంటింటి ద్వారా సర్వే చేపట్టాలని విస్తృతంగా వైద్య శిబిరాలు నిర్వహించి వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు.మండలాల పరిధిలోని సంబంధిత శాఖల అధికారులను సమన్వయం చేసుకొని వ్యాధి నివారణ కార్యక్రమం లో భాగంగా పారిశుద్ధ్య కార్యక్రమాలు ఆంటీ లార్వల్ ఆపరేషన్ లు చేపట్టాలని, నీరు నిల్వ ఉన్న ప్రదేశాలలో ఆయిల్ బాల్స్ వేయాలని, అన్ని గ్రామాలలో గ్రామపంచాయతీ సిబ్బంది సహకారంతో సాయంత్రం ఫాగింగ్ చేయించాలని ఆదేశించారు.ప్రజలు కూడా వ్యాధుల పట్ల నిర్లక్ష్యం వహించకుండా జ్వరం రాగానే ప్రభుత్వ ఆసుపత్రులకు వెళ్లి వైద్య పరీక్షలు చేయించుకోని చికిత్స పొందాలని కోరారు.ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతను పాటిస్తూ, కాచి చల్లార్చి వడబోసిన నీటినే తాగాలని, నిల్వ ఉంచిన ఆహార పదార్థాలను సేవించకుండా తాజాగా వేడిగా ఉన్న పరిశుభ్రమైన ఆహారాన్ని భుజించాలని తద్వారా వ్యాధుల బారిన పడకుండా చూసుకోవాలని తెలిపారు.వైద్య సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్యం వహించినచో శాఖ పరమైన చర్యలు తీసుకొనబడునని హెచ్చరించారు. ఈ సమీక్షా సమావేశంలో డిప్యూటీ డిఎంహెచ్వోలు డాక్టర్ గోపాలరావు, డాక్టర్ ప్రకాష్, ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ మోహన్ సింగ్,డాక్టర్ పద్మశ్రీ, డిప్యూటీ డెమో అనిల్,ఇన్చార్జ్ ఏఎంఓ శ్రీనివాస్,అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు ఎం ఎల్ హెచ్ పి లు,సూపర్వైజర్లు సదానందం,అంజద్,డీడియం నితిన్ తదితర వైద్య సిబ్బంది పాల్గొన్నారు

## నూతన విద్యార్థుల కోసం కే యు లో హెల్ప్ డెస్క్ ఏర్పాటు

**- ఏ ఐ ఎస్ ఎఫ్**



**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**

సి పి జి ఈ టి మొదటి దశ కౌన్సెలింగ్ ముగియడంతో విద్యార్థులు వివిధ యూనివర్సిటీ ల లో రిపోర్టింగ్ చేస్తున్నారు.ఈ నేపథ్యంలో అడ్మిషన్ ల కోసం నూతనంగా వచ్చే విద్యార్థుల సందేహాలు నివృత్తి చేయడానికి కాకతీయ యూనివర్సిటీలో ఏ ఐ ఎస్ ఎఫ్ ఆధ్వర్యంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశారు. వివిధ జిల్లాల నుండి కాకతీయ యూనివర్సిటీలో అడ్మిషన్ పొందిన విద్యార్థులు ఏ ఐ ఎస్ ఎఫ్ ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ వద్దకి వచ్చి వారి అనుమానాలు నివృత్తి చేసుకున్నారు. ఈ క్రమంలో ఏ ఐ ఎస్ ఎఫ్ నాయకులు అడ్మిషన్ కోసం పాటించవలసిన ప్రక్రియ, సర్టిఫికెట్ వెరిఫికేషన్ ఎక్కడ ఎలా చేసుకోవాలి,వివిధ డిపార్ట్మెంట్ ల గురించి సమాచారం,హాస్టల్ వసతి తదితర అంశాలపై నూతన విద్యార్థులకు సలహాలు,సూచనలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఏ ఐ ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఉట్కూరి ప్రణీత్ గౌడ్,జిల్లా ఉపాధ్యక్షులు కుమార్, జిల్లా సహాయ కార్యదర్శి రవితేజ తదితరులు పాల్గొన్నారు

## సీతారాం ఏచూరికి మిర్యాలగూడ సిపిఎం జోహార్లు




**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**

సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి మృతి పట్ల మిర్యాలగూడ సిపిఎం కమిటీ ఆధ్వర్యంలో నివాళులర్పించారు గురువారం సాయంత్రం స్థానిక సిపిఎం కార్యాలయంలో ఏచూరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ మాట్లాడుతూ బాల్యం దశ నుండే కమ్యూనిస్టు భావజాలంతో ముందుకు సాగారన్నారు జీవితాంతం కమ్యూనిస్టు ఉద్యమంలో పాలుపంచుకున్నారని చెప్పారు. రెండుసార్లు పార్లమెంటు సభ్యుడుగా ఉండి పేద ప్రజల సమస్యలపై పార్లమెంట్లో గలమెత్తిన నాయకుడు అన్నారు. ఇందిరా గాంధీ ప్రభుత్వం విధానాలను తీవ్రంగా వ్యతిరేకించిన కరుడుగట్టిన కమ్యూనిస్టు నాయకుడు సీతారాం ఏచూరి అని అన్నారు. ఆయన ఆశయ సాధన కోసం కార్యకర్తలు కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు జగదీష్ చంద్ర, సత్యనారాయణ రావు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, డా. మల్లు గౌతమ్ రెడ్డి, భవాండ్ల పాండు, రాగిరెడ్డి మంగారెడ్డి, పరుశురాములు,శశిధర్ రెడ్డి, తిరుపతి రా%శీ%మ్మూర్తి,ఎండి అంజాద్, ఆయూబ్, గాదె పద్మ, గోవర్ధనా, కోడిరెక్క మల్లయ్య, పల్లా బిక్షం, నాగేందర్, అరుణ, మాధవరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రామకృష్ణ, ఆకారపు రాములు, వజీర్, బాషా తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ రోడ్డు మంజూరు చేయడం హర్షణీయం

**-మాజీ సర్పంచ్ జక్క వెంకట్ రెడ్డి**

**-రామలింగేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ కోమటిరెడ్డి అనంతరెడ్డి**



**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మెయిన్ రోడ్డు నుండి కాటేపల్లి వరకు దాదాపు 15 కిలోమీటర్ల వరకు గాను 32 కోట్ల వ్యయంతో డబుల్ రోడ్డు నిర్మాణానికి సహకరించిన పైళ్ళ మల్లారెడ్డి సినీ ఫోటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అమెరికా పర్యటనలో భాగంగా డబుల్ రోడ్డు నిర్మాణం గురించి కోరడం జరిగింది.రోడ్డు నిర్మాణం మంజూరు చేసినందుకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి,ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డికి, ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు పులిగిల్ల గ్రామ మాజీ సర్పంచ్ జక్కా వెంకట్ రెడ్డి,రామలింగేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ కోమటిరెడ్డి అనంతరెడ్డి,ఎంపీటీసీ బండారు ఎల్లయ్య, మాజీ ఉప సర్పంచ్ పైళ్ళ రవీందర్ రెడ్డి సహకరించిన మంత్రి ఎంపీ ఎమ్మెల్యేకు గ్రామ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## సమస్యల కోసం నా కార్యాలయం రావడం కాదు, మీ సమస్యల పరిష్కారానికి నేనే నేరుగా డివిజన్లకి వస్తున్నా

**-న్యూ శాయంపేట కి మహర్దశ...**

**-2కోట్లతో అభివృద్ధి పనులకు నిధులు కేటాయిస్తామన్న ఎమ్మెల్యే...**

**-తక్షణమే అధికారులు క్షేత్ర స్థాయిలో ప్రజా ప్రతినిధులతో కలిసి నివేదికలు అందించాలి**

**-వార్డు పర్యటనలో భాగంగా 31వ డివిజన్లో ఎమ్మెల్యే,మేయర్ విస్తృత పర్యటన...**

**-రోడ్డు వెడల్పులో ప్రజలందరూ సహకరించాలి...**

**-సెంటర్ లైటింగ్ సిస్టంతో ప్రధాన రోడ్డు సుందరికరణ పనులు....**

**-న్యూ శాయంపేట,కాజీపేట ప్రత్యేక దృష్టితో అభివృద్ధి**

**-పర్యటనలో అంతర్గత సిసి రోడ్ నిర్మాణాలకు కొబ్బరికాయ కొట్టిన ఎమ్మెల్యే మేయర్....**

**-రూ.168,500/-ల విలువగల సీఎం సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు అందించారు.**



**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**

పశ్చిమ నియోజవర్గంలో ఉన్న ప్రతి డివిజన్లోని ఒక్కొక్క డివిజన్ క్షేత్రస్థాయిలో పర్యటించడం జరుగుతుందని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. గురువారం రోజు వరంగల్ మేయర్ గుండు సుధారాణి ఉన్నతాధికారులతో కలిసి 31వ డివిజన్ న్యూ శాయంపేటలో ఎమ్మెల్యే పర్యటించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ అధికారం రాకముందు నియోజకవర్గంలో ప్రతి డివిజన్ లలో పాదయాత్ర చేసినప్పుడు నా దృష్టికి వచ్చిన ప్రతి ఇబ్బందులను, కష్టాలను పరిష్కరించే దిశగా ఈ పర్యటన ఉంటుందని తెలియజేశారు.గత ప్రభుత్వ పాలకుల చేతుల వెనుబడిన న్యూ శాయంపేటను అభివృద్ధి చేయడం కోసం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ నుంచి,కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ నుంచి, సి డి ఎఫ్ నుంచి దాదాపు 2 కోట్ల నిధులను కేటాయించానని గుర్తు చేశారు.ఈ నిధులతో రోడ్లు, సైడ్ డ్రైనేజ్ వ్యవస్థను మరింత మెరుగు పరిచే విధంగా ప్రణాళికలు రూపొందిచాలని అధికారులకు ఆదేశించారు.రోడ్డు వెడల్పు కార్యక్రమంలో స్థానిక ప్రజలు ప్రభుత్వానికి సహకరించాలని అందరు సమిష్టి కృషితో అభివృద్ధిలో అందరు కలిసి కట్టుగా వారం రోజులలో ఇంటి ముందు నిర్మానాలని స్వచ్ఛదంగా తొలగించాలని కోరారు.సుజిత్ నగర్ వార్డులో పరిశీలించారు కాలనీలో ఉన్న ప్రధాన సమస్యలను వెంటనే పరిష్కరిస్తానని కాలానివాసులకు హామీ ఇచ్చారు.

## శాసన మండలి లో ప్రతిపక్ష నేతగా సిరికొండ మధుసూదనాచారి

**తరంగాలు /భూపాలపల్లి ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్ర సమితి ఆవిర్భావం నుండి.. ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో కేసీఆర్ కు కుడి భుజంలా పనిచేసి.. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించే వరకు ప్రజలలో ఉద్యమ చైతన్యం రగిలించిన మధుసూదనాచారికి 2014లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో భూపాలపల్లి ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించి గెలిపించిన కేసీఆర్.. మధుసూదనాచారికి స్పీకర్ పదవిని కట్టబెట్టి..చారి సాబ్ పై సీఎం కేసీఆర్ కు ఉన్న మమకారాన్ని చాటుకున్నారు. అదేవిధంగా మధుసూదనాచారి కోరిక మేరకు సీఎం కేసీఆర్ మారుమూల అటవీ ప్రాంతంగా ఉన్న భూపాలపల్లిని జిల్లాగా ప్రకటించి,జయశంకర్ భూపాలపల్లి జిల్లాగా నామకరణం చేసి,జిల్లా అభివృద్ధికి వేల కోట్లను వెచ్చించి, జయశంకర్ సార్ కు అంకితం ఇవ్వడం మధుసూదనాచారి





ఘనతగా ప్రజలు అభివర్ణించుకుంటున్నారు.ఎన్నో అభివృద్ధి పనులు,నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న వాగులు,వంకలపై బ్రిడ్జిల నిర్మాణంతో పాటు ఆర్ అండ్ బి రోడ్లు,బిటి రోడ్లు,సిసి రోడ్ల నిర్మాణం,విద్యాసంస్థల నెలకొల్పు,తెలంగాణ ప్రభుత్వం అతి ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను అర్హులైన లబ్దిదారులకు చేరేలా చర్యలు తీసుకోవడం ఆయనకే చెందింది. కాగా శాసన మండలి లో ప్రతిపక్ష నేతగా తెలంగాణ తొలి శాసనసభాపతి ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి ని ఎంపిక చేస్తూ ప్రభుత్వము నుండి గెజిట్ వెలువడడం చాలా సంతోషాన్ని కలిగిస్తున్నది.. మంచివారికి మంచి రోజులు వస్తాయి అనడానికి ఇది నిదర్శనం. మళ్లీ భూపాలపల్లి నియోజకవర్గానికి మంచి జరిగే తరుణం మన ముందుకు వస్తున్నది అని భూపాల్ పల్లి జిల్లా యూత్ నాయకులు మధుసూదనాచారి వీరాభిమాని సంఘ రాజేందర్ ఆనందాన్ని వ్యక్తం చేశారు

## 31వ డివిజన్ లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి






**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**

ప్రజా పాలనలో భాగంగా ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు ప్రజల వద్దకే వెళ్లి వారికి ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు అన్ని శాఖల అధికారుల సమన్వయంతో స్థానిక కార్పొరేటర్ మామిండ్ల రాజు ఆధ్వర్యంలో పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేసి సుమారు 2 కోట్లకు పైగా నిధులు వెచ్చించి అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు ఈ కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి గ్రేటర్ వరంగల్ కార్పొరేషన్ మేయర్ గుండు సుధారాణి వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.శాయంపేట అభివృద్ధికి సహాయ సహకారాలు అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది త్వరలో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటుకు టెండర్లను పిలవడానికి సిద్ధంగా ఉన్నాం రోడ్డు వెడల్పు కార్యక్రమంలో స్థానిక ప్రజలు ప్రభుత్వానికి సహకరించాలని అందరి సమిష్టి కృషితో అభివృద్ధి జరుగుతుందని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి స్థానిక ప్రజలకు పిలుపు నిచ్చారు రోడ్డు వెడల్పులో పోతున్న ఇండ్లకు అలాంటి వారికి ప్రభుత్వ సహాయ సహకారాలు అందిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.సుజిత్ నగర్ ను అభివృద్ధి చేస్తానని రాజేందర్ రెడ్డి తెలిపారు అలాగే 1,68500 రూపాయల సీఎం సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు అందించినారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సురేందర్,మాజీ కార్పొరేటర్లు మోహన్ రావు, శివశంకర్ సీనియర్ నాయకులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## వినాయక మండపాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు

**–డీసీసీబీ మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి**




**తరంగాలు న్యూస్, ఆలేరు ఆర్సీ:**



యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మున్సిపాలిటీ యాదగిరిపల్లి న్యూ కాలనీ ట్యాంక్ దగ్గర మహా గణపతి నవరాత్రి ఉత్సవాలులో భాగంగా గురువారం రోజు వినాయక మండపాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించి మరియు అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర సహకార బ్యాంకు మాజీ వైస్ చైర్మన్, ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీసీబీ మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి . ఈ కార్యక్రమంలో గణపతి భక్తులు పాల్గొన్నారు.

## ప్రత్యేక అధికారిగా బాధ్యతలు చేపట్టిన పశుసంవర్ధక శాఖ ఏడి వెంకటేశ్వర్లు..



**తరంగాలు ప్రతినిధి/వర్ధన్నపేట:**



వర్ధన్నపేట మండల ప్రజా పరిషత్ ప్రత్యేక అధికారిగా వర్ధన్నపేట పశుసంవర్ధక శాఖ ఉప సంచాలకులు బి వెంకటేశ్వర్లు గురువారం బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా వర్ధన్నపేట ఎంపీడీవో వెంకటరమణ,ఎంపీఓ ధనలక్ష్మి ప్రత్యేక అధికారికి పుష్పగుచ్చం అందించి,శాలువా కప్పి సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఇల్లంద గ్రామపంచాయతీ కార్యదర్శి రామారావు,పంచాయతీ కార్యదర్శులు,మండల ప్రజా పరిషత్ కార్యాలయం జూనియర్ అసిస్టెంట్ శేషగిరి, టైపిస్ట్ మంజుల, కంప్యూటర్ ఆపరేటర్లు సంతోష్, సురేష్, కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అవినీతి నిర్మూలన భారతదేశంలో జరిగేనా ?

**–చట్టాలు కఠినంగా అమలు చేసే ప్రభుత్వాలు వస్తాయా ?**

**తరంగాలు/హన్మకొండ ప్రతినిధి**

ఇవి భారతదేశంలో అవినీతి నిరోధక చట్టాలు అవి అమలులోకి వచ్చిన సంవత్సరాలు:అవినీతి నిరోధక చట్టం, 1988 – ఈ చట్టం ప్రభుత్వ సంస్థలు ప్రజాసేవకులలో అవినీతిని నిరోధించడానికి ప్రధాన చట్టం. లంచాలు,అధికార దుర్వినియోగం వంటి అవినీతిపరమైన కార్యకలాపాలకు శిక్షలను విధిస్తుంది. లోకపాల్ మరియు లోకాయుక్త చట్టం, 2013 – ఈ చట్టం జాతీయ స్థాయిలో లోకపాల్,రాష్ట్ర స్థాయిలో లోకాయుక్తలను ఏర్పాటు చేసి, ప్రజాసేవకులపై అవినీతి కేసులను విచారణ చేయడానికి వీలు కల్పించింది.విసిల్ బ్లోయర్స్ రక్షణ చట్టం 2014 – ఈ చట్టం అవినీతిని బహిర్గతం చేసే విశిల్ బ్లోయర్స్‌కు రక్షణ కల్పించడానికి ఒక విధానాన్ని అందిస్తుంది, ప్రత్యేకంగా ప్రభుత్వ,ప్రజాస్వామ్య రంగాల్లోకేంద్ర విజిలెన్స్ కమిషన్ చట్టం, 2003 – ఇది కేంద్ర విజిలెన్స్ కమిషన్ (సి వి సి) కు ప్రభుత్వం లోపల ఉన్న అవినీతి ఫిర్యాదులను ఎదుర్కొని విచారణ చేయడానికి అధికారాన్ని ఇస్తుంది.బెనామీ లావాదేవీలు (నిషేధం) చట్టం, 1988 (2016లో సవరణ చేయబడింది) – ఈ చట్టం బెనామీ లావాదేవీలను నిషేధిస్తుంది, ఇందులో వ్యక్తి కొనుగోలు చేసే ఆస్తి కోసం డబ్బు చెల్లించేవారు వేరే వ్యక్తి ఉంటారు, ఇది సాధారణంగా అవినీతి కోసం ఉపయోగిస్తారు.ధన శుభ్రతా చట్టం, 2002 – ఈ చట్టం మనీ లాండరింగ్‌ను నిరోధించడానికి ఉద్దేశించబడింది.అవినీతితో సంబంధం ఉన్న ఆస్తులను స్వాధీనం చేసుకోవడంలో ఉపయోగపడుతుంది.ఈ చట్టాలు భారతదేశం లో ప్రజల వ్యక్తిగత,పబ్లిక్, ప్రైవేట్ రంగాలలో అవినీతికి వ్యతిరేకంగా పోరాటానికి ప్రధాన పునాది.ఈ చట్టాలు భారత దేశంలో అమలవుతున్నాయా లేదా అంటే లేదనే చెప్పాలి,ఏ ప్రభుత్వం ఏర్పడ్డ చట్టాలు చేయడం వరకే పరిమితం అవుతున్నాయి,చట్టాల అమలు చేసే ప్రయత్నంలో విఫలమవుతున్నాయి.ప్రజల్లో వస్తున్నటువంటి తీవ్రమైన విమర్శలను తిప్పుకొట్టేందుకే ఈ నూతన చట్టాలను తీసుకొస్తూ తర్వాత దాని అమలులో మాత్రం చిత్తశుద్ధి లేకుండా వ్యవహరిస్తున్నాయి ప్రభుత్వాలు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అన్నీ కూడా లాభాపేక్ష తో వారి సొంత పార్టీ ప్రయోజనాల కోసం వారి స్థిరాస్తులను పెంచుకోవడం కోసం స్వయంగా ఆ ప్రభుత్వాలే అవినీతిలో కూడుకుపోతున్నాయి, ఒకవైపు భారత దేశంలో అత్యంత సంపన్న వర్గాలైనటువంటి ప్రైవేట్ ఆర్గనైజేషన్లను కేంద్ర ప్రభుత్వమే కాపాడుతున్నాయి. వారికి సబ్సిడీలు అందిస్తూ అతి తక్కువ కు



భూములను కేటాయిస్తూ , వారికి బ్యాంకు లోన్లు ఇచ్చినప్పటికీ కూడా ఆ లోన్లు కట్టకుండా విదేశాలకు పారిపోతే వారి రుణాలను మాఫీ చేస్తూ,ప్రజలపై తీవ్రమైన భారాన్ని మోపుతున్నాయి.ఒక సామాన్యుడు 10,000 రూపాయిలు తీసుకుంటే ఆ రుణం కట్టకుండా ఆత్మహత్య స్థాయికి వెళుతున్నారు,అలా బ్యాంకులు, ప్రభుత్వాలు వేధిస్తున్నాయి.కానీ వేలకోట్ల అప్పులు చేసి స్కాములు చేసి దేశం దాటి పోతున్న వ్యక్తులను ప్రభుత్వాలే కాపాడుతున్నాయి,మరో ముందడుగు వేసి ఆ రుణాలను మాఫీ చేపిస్తున్నాయి.ఇలాంటి పరిస్థితులు కొనసాగితే దేశం దుర్భర పరిస్థితి ఎదుర్కోక తప్పదు అందుకనే ఒకవైపు రాష్ట్రంలో కేంద్రంలో ఇలా చేస్తున్నటువంటి విధానాలను పూర్తిగా మనం వెతిరింకించాల్సిన అవసరం ఉన్నది.ప్రజలు సమాజం పట్ల బాధ్యతగా తమకు జరుగుతున్న నష్టాలను తెలుసుకుంటూ దాన్ని నిరసన రూపంగా ప్రభుత్వాలకు తెలియజేసే ప్రయత్నాలు చేయాలి అప్పుడే ప్రభుత్వాలు మేలుకుంటాయి లేని పక్షంలో మనకు తెలియకుండానే మనల్ని దోపిడి విధానాల్లోకి నెట్టి వేయబడుతున్నం,కాబట్టి చట్టాల కోసం పోరాడినటువంటి మనం, వాటి అమలు కోసం తీవ్రమైన పోరాటం చేయాల్సిన అవసరం ఉన్నది. ఈ దేశంలో ప్రధాన సమస్యగా పట్టిపీడిస్తున్నది అవినీతి, దీన్ని నిర్మూలించిననాడే దేశం పురోగతి సాధిస్తుంది. అడుగడుగున లంచాలకు దోపిడీ విధానాన్నికి స్వస్తి పలికే రోజున ప్రజలు పేదరికం నుండి బయటపడతారు. ఇది జరగాలంటే ప్రభుత్వాల నిర్ణయాలతోనే సాధ్యమని నేను మనస్ఫూర్తిగా నమ్ముతున్నాను. ఒక వైపు ప్రతి రోజు పత్రికల్లో,వివిధ మాధ్యమాల్లో ఏదో ఒక మూలన అవినీతి పాల్పడుతున్న నాయకులు, మంత్రులు, ముఖ్యమంత్రిలు, వారి కుటుంబ సభ్యులు లేదా అధికారులు అని కనిపిస్తున్నాయి, ఎవరి ఒకరు అవినీతి నిరోధక ఆఫీసర్లుకు పట్టుబడుతూనే ఉన్నారు,ఇంతటి దుర్మార్గమైన స్థితి భారతదేశంకి రావడానికి కారణం వ్యక్తిగత ప్రయోజనాల కోసం తమ ఆత్మ అభిమానాన్ని అమ్ముకుంటున్న వైనం. ఈ దేశంలో అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్నటువంటి నాయకులు,అధికారులు వారిపై ఉన్నటువంటి కేసులు,వాటి పురోగతి, ఆ కేసుల్లో వచ్చినటువంటి జడ్జిమెంట్ ప్రజలకు ఒక పోర్టల్ లో ఉంచాల్సిన అవసరం ఉంది. అది ప్రజలకు అందుబాటులోకి వస్తే ప్రజలకు అవగాహన కలుగుతుంది.త్వరగా ఈ అవినీతి ఆరోపణలు ఉన్నటువంటి కేసులను ప్రభుత్వం మరియు కోర్టులు తక్షణమే నిర్ణయాలు తీసుకుంటూ విచారణ త్వరగా పూర్తిచేసి జడ్జిమెంట్ కూడా త్వరగా ఇచ్చే విధానాన్ని ప్రవేశపెట్టాలి ఒకవేళ అధికారులు గానీ నాయకులు గానీ ఇలాంటి అవినీతికి పాల్పడితే అతి కఠినమైన శిక్షను విధించే విధానాన్ని భారతదేశంలో అమలు చేయాలి.ఒకవైపు లోక్పాల్ బిల్లు అమలు కోసం ఎంతో పోరాటం జరిగితే భారతదేశ ప్రజలంతా ఆ బిల్లు అమలు కోసం వారి వెనకాల నిల్చని ప్రభుత్వాన్ని ఓట్లు వేసి మార్చేశారు,ప్రజలు వారి ఓటుతో సమాధానం ఇచ్చారు.కానీ వారు కోరుకున్నటువంటి ప్రభుత్వం ఏర్పడలేదు దానికి ప్రజలు ఇప్పటికీ చింతిస్తూనే ఉన్నారు. చైనా మరియు కొన్ని దేశాలలో అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న నాయకులనీ,అధికారులనీ కఠినంగా శిక్షించడం,ఏకంగా ఉరిశిక్షలు వేస్తున్నాయి,అంతటి కఠినమైన శిక్ష నేను కోరడంలేదు,వారి ప్రభుత్వాలు తీసుకున్నటువంటి నిర్ణయం అలాంటివి.నేను మనస్ఫూర్తిగా కోరుకుంటున్నది అవినీతి చేయకుండా ఉండే విధంగా ఒక కఠినమైన శిక్షాస్మృతిని తక్షణమే ఏర్పాటు చేయాలి.అవినీతి కేసుని మూడు నెలల లోపే విచారణతో ముగించి, జడ్జిమెంట్ ఇచ్చే విధంగా ఉండాలని అది పక్షపాతం లేకుండా జరగాలని. నేను కోరుకుంటున్నా ఒకవేళ అధికారులు తప్పు చేస్తే సర్వీస్ నుండి రిమూవ్ చేయాలని నాయకులు తప్పులు చేస్తే వారిని శాశ్వత ఎన్నికల నుండి బహిష్కరించాలని కోరుకుంటున్నాను,ఇలా ప్రజల్లో చైతన్యం వచ్చి మరో అవినీతి పోరాటం చేసి వారి హక్కులను సాధించుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ,అవినీతి వ్యతిరేక సినిమాలు వస్తె హిట్ చేయడం ఆదరించడం కాదు,నిజంగా అది జరగాలని కోరుకుందాం పోరాడుదాం,ధన్యవాదాలతో – తాడిశెట్టి క్రాంతి కుమార్ తెలంగాణ ఉద్యమకారుడు, రాజకీయ విశ్లేషకుడు, హనుమకొండ జిల్లా జేఏసీ కన్వీనర్, తెలంగాణ జిల్లాల పూలే యువజన సంఘం కన్వీనర్, వరంగల్ నల్గొండ ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ కంటెస్టెడ్ కాండేట

# మహిళలు ఆర్థికంగా ఎదగాలి

**తరంగాలు/ ప్రతినిధి, నర్సంపేట:**

నెక్కొండ మండలం దీక్షకుంట గ్రామంలో ఈరోజు ఏర్పాటు చేసిన గణేష్ గ్రామ ఐక్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, హాజరై మహిళలు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలతో కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేసుకొని ఆర్థికంగా ఎదగాలని ప్లాస్టిక్ రహిత సమాజాన్ని ఏర్పాటు చేసే లక్ష్యంలో దీక్షకుంట మహిళా సంఘాలు ముందుండాలని సూచించారు అదేవిధంగా VO ల ద్వారా స్వయం సహాయక గ్రూపులకు ఐదు లక్షల చెక్కుల పంపిణీ చేసినారు అలాగే మహిళా సంఘాలకు జ్యూట్ బ్యాగులను అందించినారు కార్యక్రమంలో APM శ్రీనివాస్, సిసి రవీందర్ VOA యాకాంబరం, మండల కాంగ్రెస్ అధ్యక్షులు బక్కి



అశోక్,నెక్కొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్ మండల కాంగ్రెస్ నాయకులు కుసుమ చెన్నకేశవులు మార్కెట్ డైరెక్టర్ రావుల మైపాల్ రెడ్డి దీక్షకుంట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మెరుగు కుమార్ స్వామి, నాయకులు పులి నవీన్, రాంబాబు, కిరణ్,కొండల్ రెడ్డి, జక్కుల రాజు, గ్రామైక్య సంఘం సభ్యులు మహిళలు తదితరులు పాల్గొన్నారుకాంగ్రెస్ పార్టీ వీరాభిమాని దాసరి హరి మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించిన నర్సంపేట పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి నెక్కొండ మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ వీరాభిమాని దాసరి హరికృష్ణ అనారోగ్య కారణంతో మరణించగా ఆయన పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళు లర్పించిన నర్సంపేట పిసిసి సభ్యులు దోర్నకల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కో ఆర్డినేటర్ ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్ పట్టణ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్ నర్సంపేట కోర్టు AGP అడ్వకేట్ బండి శివకుమార్ మండల పార్టీ నాయకులు కుసుమ చెన్నకేశవులు మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మైపాల్ రెడ్డి చల్ల పాపి రెడ్డి మేర్గు విజయ్ పోలిశెట్టి భాను కొత్త కొండ గణేష్ తదితరులు దాసరి హరికృష్ణకు నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు

## దశ దినకర్మకు కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎంపీటీసీ, గ్రామ పార్టీ అధ్యక్షులు

**తరంగాలు/సంగెం**

మండలంలోని కాపుల కనపర్తి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ సదిరం శంకరయ్య భార్య అయినా సదిరం ఎల్లమ్మ అనారోగ్యంతో ఇటీవల కాలంలో మరణించగా, గురువారం నాడు జరిగిన దశదినకర్మ కార్యక్రమంలో కాపుల కనపర్తి మాజీ ఎంపీటీసీ సుతారి బాలకృష్ణ, బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు సదిరం రవికుమార్ పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ



సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకటాపురం మాజీ సర్పంచ్ పూజారి గోవర్ధన్, గౌడ సంఘం అధ్యక్షులు బిక్షపతి,సదిరం జగన్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం





### -భారతదేశపు కీర్తి,ప్రతిష్టలకు భంగం వాటిల్లేల చేసిన వ్యాఖ్యలకు బిజెపి నాయకుల నిరసన

**తరంగాలు ప్రతినిధి /వరంగల్:**
వరంగల్ జిల్లా తూర్పు నియోజకవర్గం వరంగల్ చౌరస్తా లో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలకు నిరసనగా బీజేపీ నాయకులు రాహుల్ గాంధీ దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ మాట్లాడుతూ అమెరికా పర్యటనలో భారతదేశ కీర్తి ప్రతిష్టలను, ప్రజాస్వామ్యం పట్ల, భారతదేశ ప్రజలను అవమానించేలా రాహుల్ గాంధీ వ్యాఖ్యలు చేయడానికి తీవ్రంగా ఖండిస్తున్నామని, దేశంపై అక్కస్సుతో విషం చిమ్ముతున్నారని మండిపడ్డారు. రిజర్వేషన్ల రద్దుకు తెరలేపోతున్నారని, భారత వ్యతిరేక శక్తులు, వ్యక్తులతో రాహుల్ సమావేశం కావడం దుర్మార్గం అని అన్నారు. అప్పుడు నెహ్రూ తర్వాత ఇందిరా ఇప్పుడు రాహుల్ ఎస్సీ,ఎస్టీ,బీసీల సామాజిక న్యాయానికి తూట్లు పొడిచేందుకు తాను తన పార్టీ సిద్ధమని మరోసారి మైనార్టీ పక్షపాతాన్ని బహిరంగంగా రాహుల్ గాంధీ ప్రకటించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. విదేశీ పర్యటనలో రాహుల్ గాంధీ ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటని ఆయన వ్యాఖ్యలు దేశ ప్రతిష్టను గాయపరిచాయని మండిపడ్డారు. రిజర్వేషన్లు రద్దు చేస్తామని చెప్పడం ద్వారా కాంగ్రెస్ రిజర్వేషన్ వ్యతిరేక వైఖరి బయటపడిందని అన్నారు బిజెపి ఉన్నంతవరకు రిజర్వేషన్లను రద్దు చేయడం గాని దేశభద్రతతో ఎవరైనా చిలగాటమాడటాన్ని అనుమతించదని అన్నారు. రిజర్వేషన్లు కల్పించిన అంబేద్కర్ను ఓడించిన చరిత్ర కాంగ్రెస్ ది అని అన్నారు. ఇలా హక్కుల కోసం రాహుల్ గాంధీ మాట్లాడటం విడ్డూరంగా ఉందని గంట రవికుమార్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. అనంతరం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్, రత్నం సతీష్, డా. వన్నాల వెంకటరమణ రాహుల్ గాంధీ మాటలను తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శులు బాకం హరిశంకర్, మల్లాడి తిరుపతి రెడ్డి, సీనియర్ నాయకులు సముద్రాల పరమేశ్వర్, జల్గం రంజిత్, ఉపాధ్యక్షులు కనుకుంట్ల రంజిత్, ఎర్కుల రఘునారెడ్డి, తాబేటీ వెంకట్, మాచర్ల దీందయాల్, గడ్డల కుమార్ యాదవ్, కార్యదర్శులు గోకే వెంకట్, టేకుమట్ల రేణుక, జడ సతీష్,మేఘరాజ్ సుమన్ ఖత్రి, మొనోర్టీ మోర్చా అధ్యక్షులు సర్దార్ గోవింద్ సింగ్, కిసాన్ మోర్చా అధ్యక్షులు బైరి నాగరాజు, అధికార ప్రతినిధి మాదిరెడ్డి దేవేందర్ రెడ్డి, కుంధురి మహేందర్ రెడ్డి,నాయకులు బండి సాంబయ్య యాదవ్,సోషల్ మీడియా కన్వీనర్ నోముల రతన్, సహకార సంఘాల సెల్ కన్వీనర్ కందుకూరి శ్రీనివాస్,డివిజన్ అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సబ్ కలెక్టర్ ని కలిసిన టీవైజెఎఫ్ జర్నలిస్ట్ యూనియన్ సభ్యులు



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**
మిర్యాలగూడ నూతన సబ్ కలెక్టర్ ని టివైజెఎఫ్ జర్నలిస్ట్ యూనియన్ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు టివైజెఎఫ్ తరుపున నోటేబుక్స్,పెన్నులు అందజేశారు ఈ సందర్భంగా టివైజెఎఫ్ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శి లు బంధనకంటి శంకర్,జడ సైదులు యాదవ్ ఉపాధ్యక్షుడు పుట్టలమధు మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను నిరుపేదలకు అందే విదంగా,జర్నలిస్ట్ ల సమస్యలు పరిష్కరించే విదంగా చర్యలు తీసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో యూనియన్ సభ్యులు,తోట మహేష్, ,శ్రావణ్,తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల శ్రేయస్సు పిఆర్టియు లక్ష్యం

**-పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు డి వెంకటేశ్వరరావు**





**పినపాక/తరంగాలు**
ఉపాధ్యాయుల శ్రేయసే లక్ష్యంగా టిఆర్టియు పనిచేస్తుందని పిఆర్టియు జిల్లా అధ్యక్షులు డి వెంకటేశ్వరరావు అన్నారు. గురువారం పినపాక మండలం పి ఆర్ టి యు కార్యవర్గ సమావేశం ఈ బయ్యారం ప్రాథమిక పాఠశాలలో నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వరరావు తో పాటు జిల్లా కార్యదర్శి రవి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. పిఆర్టియు సంఘం విజ్ఞప్తి మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల బదిలీలు, పదోన్నతులు చేపట్టిందన్నారు. రాష్ట్రంలో 26,000 ఉపాధ్యాయులు, 30 వేల మంది ఉపాధ్యాయులకు బదిలీలు జరిగాయని తెలిపారు. పాఠశాలల్లో సౌకర్యాలు మెరుగుపడుతున్నాయని విద్యార్థుల నమోదు తగ్గుతుందన్నారు. విద్యార్థుల నమోదుకు ఉపాధ్యాయులు గురిచేసి పాఠశాలలను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఉపాధ్యాయులకు బోధనకి ఎక్కువ సమయం ఇచ్చి మిగతా పనులను తగ్గించాలని కోరారు. అనంతరం బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు రాంబాబు, శ్రీనివాసును ఘనంగా సన్మానించారు. పిఆర్టియు నూతన కార్యవర్గం ఎంపికపి ఆర్ టి యు మండల నూతన కార్యవర్గమును ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా వేల్పుల రవికుమార్( జానంపేట ప్రాథమిక పాఠశాల), ప్రధాన కార్యదర్శిగా శ్రీకాంత్( వెంకటరావుపేట ప్రాథమిక పాఠశాల), గౌరవ అధ్యక్షులుగా కంది తిరుపతిరెడ్డి, అసోసియేషన్ అధ్యక్షులుగా సాంబమూర్తి, మహిళ అధ్యక్షురాలుగా చాంద్ బేగం, కార్యదర్శిగా దేవేందర్, ఉపాధ్యక్షులుగా నిర్మలాదేవి షబ్బీర్ పాషలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా బి శ్రీనివాసరావు వ్యవహరించారు. ఈ సమావేశంలో పిఆర్టియు సభ్యులు రాష్ట్ర నాయకులు డి రామిరెడ్డి, పిఆర్టియు సంఘం ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## సీతారాం ఏచూరి మృతి పార్టీకి తీరని లోటు

**-సిపిఎం మండల కార్యదర్శి నిమ్మల వెంకన్న**



**పినపాక/తరంగాలు**
వామపక్ష ఉద్యమాలకు ఏచూరి ఒక ఐకాన్ అని సీపీఎం పినపాక మండల కార్యదర్శి నిమ్మల వెంకన్న అన్నారు. గురువారం ఆయన పినపాక మండల కేంద్రంలో మాట్లాడుతూ సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఎన్నో ప్రజా సమస్యలపై పోరాడారన్నారు. ఆయనను కోల్పోవడం గురించి విని చాలా బాధపడ్డానన్నారు. కామ్రేడ్ సీతారాం ఏచూరి మరణం తీరని లోటని ఆయన కుటుంబసభ్యులకు హృదయపూర్వక సానుభూతిని తెలిపారు.

## ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం..

**-కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళ నాయకురాలు మద్దినేని బేబి స్వర్ణకుమారి**
**-కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు దరావత్ సురభి నాయక్**






**తరంగాలు / పాలేరు ఆర్సీ :-**
తిరుమలాయపాలెం నేలకొండపల్లి ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు మద్దినేని బేబి స్వర్ణకుమారి అన్నారు. ఖమ్మంలోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో పాలేరు నియోజకవర్గంలోని తిరుమలాయపాలెం, నేలకొండపల్లి మండలాల చెక్కుల పంపిణీ కార్యక్రమం గురువారం జరిగింది. ఈ సందర్భంగా రెండు మండలాలకు చెందిన 37మంది లబ్ధిదారులకు రూ. 11 లక్షల 50వేలు విలువ చేసే చెక్కులను అందించారు. స్వర్ణకుమారి మాట్లాడుతూ పాలేరు నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా మంత్రి పొంగులేటి కృషి చేస్తున్నారన్నారు. పాలేరు ప్రజలకు ఏ కష్టం వచ్చినా మంత్రి పొంగులేటి శీనన్న ఆదుకుంటారని అభయమిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు చావా శివరామకృష్ణ, మాజీ ఎంపీపీ కొప్పుల అశోక్, నేలకొండపల్లి మార్కెట్ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, మద్దుల పల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నరేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ జడల నగేష్ గౌడ్ , శాఖమూరి రమేష్, తాటికొండ కిరణ్, అశోక్, దూదిమట్ల వెంకట్, నాగరాజు, వెంకన్న, ఉన్నం రాజశేఖర్ తదితరులు ఉన్నారు

## పలువురిని పరామర్శించిన ఆలేరు తాజామాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి





**తరంగాలు న్యూస్, ఆలేరు ఆర్సీ**
హైదారాబాద్ లోని మలక్‌పెట్ ( యశోద ) హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న యాదగిరిగుట్ట మండలం కంమటంగూడెం కమటం వెంకటయ్యని ఆలేరు తాజామాజీ ఎమ్మెల్యే మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి గురువారం రోజు పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం యాదగిరిగుట్ట శ్రీరామ్ నగర్ లో కొన్యాల నరసింహారెడ్డి కుమారుడు ఇటీవల మరణించారు. వారి కుటుంబ సభ్యులను గురువారం రోజు పరామర్శించిన ఆలేరు తాజామాజీ ఎమ్మెల్యే మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి. వారి వెంట యాదగిరిగుట్ట మండల పార్టీ అధ్యక్షులు కర్రె వెంకటయ్య,ఆలేర్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డమీద రవీందర్ గౌడ్, మిట్ట వెంకటయ్య, శ్రీనివాస్, కౌన్సిలర్లు, వార్డు అధ్యక్షులు, బిఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

## దామరచర్లలో మత సామరస్యానికి ఆదర్శంగా రఫీ





**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**
దామరచర్ల మండలంలోని ఎర్రనామ్ కాలనీలో బుధవారం రోజు బి.ఆర్.ఎస్ పార్టీ ముస్లిం మైనార్టీ నాయకుడు రఫీ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో గణేష్ యూత్ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు. వారు రఫీ ను శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా రఫీ మాట్లాడుతూ, హిందువులు, ముస్లింలు అనే మత విద్వేషాలు లేకుండా మనుషులంతా ఒకటే అనే భావన ప్రతి ఒక్కరిలో ఆవిర్భవించాలి. మత భేదాలు లేకుండా శాంతి, సామరస్య వాతావరణంలో మన పండుగలను జరుపుకోవాలి," అని హితవు పలికారు. అంతేకాదు, "సందర్భాన్ని సద్వినియోగం చేసుకుని గణేష్ నిమర్జనాలను సంతోషకరమైన వాతావరణంలో నిర్వహించుకోవాలి, అని పేర్కొన్నారు. అన్నదాన కార్యక్రమంలో అనేకమంది గ్రామస్థులు పాల్గొని రఫీ సేవలను అభినందించారు.

## సీతారాం ఏచూరి మృతి పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేసిన జిల్లా కమిటీ

**-ఎం సాగర్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు సీఐటీయూ**





**తరంగాలు/వరంగల్ జిల్లా ప్రతినిధి:**
సిపిఎం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి మృతి పట్ల సీఐటీయూవరంగల్ జిల్లా అధ్యక్షుడు ఎం సాగర్ సంతాపాన్ని తెలుపుతూ కామ్రేడ్ సీతారాం ఏచూరి బాల్యం నుండే అభ్యుదయ భావాలను పునికి పుచ్చుకొని పెరిగిన వ్యక్తి అని తెలిపారు. మార్క్సిస్టు భావజాలానికి బద్ధుడై సిపిఎం పార్టీ జాతీయ కార్యదర్శిగా ఎదిగిన వ్యక్తి అని కొనియాడారు. తన జీవితకాలంలో అనేక పోరాటాలను ముందుండి నడిపిన వ్యక్తి అని తెలిపారు. దేశ రాజకీయాల పట్ల, ప్రపంచ రాజకీయాల పట్ల విశేషమైన అనుభవము గడించి పేరు ప్రఖ్యాతులు సంపాదించిన నాయకుడని తెలిపారు. ప్రజా ప్రతినిధిగా కూడా పనిచేసే సమయంలో తన గళాన్ని మేధస్సును ప్రజల సంక్షేమం కోసం ఉపయోగించిన మహోన్నతమైన వ్యక్తి అని కొనియాడారు. మార్క్సిస్టు పార్టీ అనేక ఒడిదుడుకులను ఎదుర్కొంటున్న సందర్భంలోనూ పార్టీని ముందుకు నడిపించడంలో క్రియాశీలక పాత్ర పోషించిన నాయకుడని వరంగల్ జిల్లా ప్రజా ఉద్యమానికి మద్దతుగా నిలిచిన వ్యక్తి. వారి మరణానికి వరంగల్ జిల్లా కార్మిక వర్గం విప్లవ జోహార్లు అర్పిస్తుందని తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ వీరాభిమాని దాసరి హరి మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించిన నర్సంపేట పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి



నెక్కొండ మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ వీరాభిమాని దాసరి హరికృష్ణ అనారోగ్య కారణంతో మరణించగా ఆయన పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించిన నర్సంపేట పిసిసి సభ్యులు డోర్నకల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కో ఆర్డినేటర్ ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్ పట్టణ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్ నర్సంపేట కోర్టు AGP అడ్వకేట్ బండి శివకుమార్ మండల పార్టీ నాయకులు కుసుమ చెన్నకేశవులు మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మైపాల్ రెడ్డి చల్ల పాపి రెడ్డి మేర్గు విజయ్ పోలిశెట్టి భాను కొత్త కొండ గణేష్ తదితరులు దాసరి హరికృష్ణకు నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు

## సెప్టెంబర్ 16 న మద్యం దుకాణాలు, బార్,రెస్టారెంట్లు బంద్

**-పోలీస్ కమిషనర్ సునీల్ దత్**

**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**



ఈ నెల 16న గణేష్ విగ్రహాల శోభయాత్ర,నిమజ్జన కార్యక్రమం వున్న నేపథ్యంలో ఖమ్మం కమిషనరేట్ పరిధిలో సెప్టెంబర్ 16 (సోమవారం) మద్యం విక్రయాలను నిలిపివేయాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు.ఈ నెల 16 ఉదయం 6:00 గంటల నుండి 17 ఉదయం 6:00 గంటల వరకు కమిషనరేట్ వ్యాప్తంగా వైన్ షాపులు (మద్యం దుకాణాలు) మద్యం సరఫరా చేసే బార్ & రెస్టారెంట్లు, క్లబ్‌లు, హెూటళ్ళు మూసివేయాలని ఆదేశించారు. గణేష్ విగ్రహాల నిమజ్జనాన్ని పురస్కారించుకొని ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకుండా ప్రశాంత వాతావరణంలో నిమజ్జన కార్యక్రమం నిర్వహించేందుకు సెప్టెంబర్ 16 న మద్యం దుకాణాలు బంద్ చేస్తున్నట్లు తెలిపారు.నిబంధనలు అతిక్రమించి ఎవరైనా మద్యం దుకాణాలు ఓపెన్ చేస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. నిబంధనలు పాటిస్తూ శాంతియుతంగా గణేష్ నిమజ్జనం కార్యక్రమం జరిగేలా సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## నా ఖమ్మం కోసం నేను, ఇందులో భాగంగా 11 లక్షలకు పైగా సేకరణ

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**



నా ఖమ్మం కోసం నేను అనే, కార్యక్రమం క్రింద జిల్లాలో ముంపు బాధితుల సహాయార్థం ప్రజల నుండి చేపడుతున్న విరాళం, ఉపయోగ వస్తువుల సేకరణకు మంచి స్పందన వస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. వినాయక చవితి నవరాత్రులను పురస్కరించుకుని వినాయక మండపాల వద్ద చేపట్టిన నా ఖమ్మం కోసం నేను కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా మంచి ఆదరణ లభిస్తున్నట్లు, ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి, కార్యక్రమంలో భాగస్వామ్యం అవుతున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమం క్రింద ఇప్పటివరకు 11 లక్షల 20 వేలకు పైగా సేకరించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ఇట్టి విరాళంతో పాటు,7 వేల 419 కిలోల బియ్యం,1230 జతల బట్టలు, 9 బ్లాంకేట్లు,75 స్టేషనరీ నోట్ పుస్తకాలు,2 జతల చెప్పులు,2 ఇతర వస్తువులు నా ఖమ్మం కోసం నేను కార్యక్రమం క్రింద గ్రామాల నుంచి ముంపు బాధితుల సహాయార్థం సేకరించినట్లు జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

# సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులలో 40 కోట్ల అవినీతిపై విజిలెన్స్ విచారణ జరిపించాలి

**-కేయూ పార్ట్ టైం లెక్చరర్స్ అసోసియేషన్ అధ్యక్షులు సోల్తి.కిరణ్ గౌడ్**



**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**

కాకతీయ యూనివర్సిటీలోని వివిధ విభాగాలలో పనిచేస్తున్న పార్ట్ టైం అధ్యాపకులు కాకతీయ యూనివర్సిటీ పార్ట్ టైం లెక్చరర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్యాంటీన్ వద్ద సమావేశమై యూనివర్సిటీ పరిధిలోని వివిధ విభాగాలలో సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులలోని దాదాపుగా 40 కోట్ల రూపాయల డబ్బులను దారి మళ్లించి అవినీతికి పాలుపడ్డ గత వీసి రిజిస్టర్ పై విజిలెన్స్ విచారణ చేపట్టాలని సెల్ ఫైనాన్స్ కోర్సులను యూనివర్సిటీకి ఆదాయ వనరుల్లాగానే చూస్తున్నారని ఐదు సంవత్సరాలు కాగానే రెగ్యులర్ కోర్స్ లుగా మార్చే నిబంధన ఉన్నప్పటికీ 15 సంవత్సరాలు దాటినా కూడా ఇప్పటివరకు రెగ్యులర్ కోర్సుగా మార్చకుండా జాప్యం చేస్తూ ఇటు అధ్యాపకులకు అటు విద్యార్థులకు తీవ్ర నష్టం జరుగుతుంది కాబట్టి వెంటనే రెగ్యులర్ కోర్సులుగా మార్చాలని ఫుల్ వర్క్ లోడ్ తో పనిచేస్తున్న 146 మంది పార్ట్ టైం అధ్యాపకులను వెంటనే కాంట్రాక్ట్ చేయాలని పార్ట్ టైం లెక్చరర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డిమాండ్ చేయడం జరిగింది అవినీతికి పాలుపడ్డ అధికారులపై చర్యలు తీసుకుంటూ తిరిగి ఏ కోర్సులలో తీసుకున్నటువంటి డబ్బులు ఆ కోర్సులకు కాలేజీలకు ఇవ్వాలని కాకతీయ యూనివర్సిటీ పార్ట్ టైం లెక్చరర్స్ అసోసియేషన్ అధ్యక్షులు సోల్తి.కిరణ్ గౌడ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ డాక్టర్ నాగేశ్వరరావు వర్కింగ్ ప్రెసిడెంట్ విజయ్ కుమార్ సలహాదారులు సుమంత్ శ్యామ్ సుందర్ చారి రజినీకాంత్ మాణిక్యం మొదలగు వారు పాల్గొన్నారు

# పార్టీలకు అతీతంగా ములుగు జిల్లాను అభివృద్ధి చేసుకుందాం





**-కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం**
**-మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణం మంజూరు.**
**-మహిళా సంఘాలకు ప్రభుత్వం ప్రోత్సాహకాలు అందిస్తూ అండగా నిలబడుతుంది.**
**-మహిళలకు 17 రకాల వ్యాపారాలకు ప్రోత్సాహకాలు అందించడానికి సిద్ధంగా ఉన్న ప్రభుత్వం.**
**-గ్రామపంచాయతీ పరిధిలోని ప్రతి తండాకు రోడ్డు కనెక్టివిటీ రహదారుల నిర్మాణం పనులు త్వరలో పూర్తి.**
**-డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో ముందుకు సాగుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.**
**-మంత్రి డాక్టర్ ధనసరి సీతక్క.**



**తరంగాలు ప్రతినిధి/ ములుగు:**

రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా మార్చడానికి, మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు అందించడంతో పాటు మహిళలు 17 రకాల వ్యాపారాలు చేసుకోవడానికి ప్రభుత్వం రుణాలను మంజూరు చేస్తున్నదని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి,గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క అన్నారు. గురువారం మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్, జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్ లతో కలిసి ములుగు మండలం మల్లంపల్లి గ్రామంలోని ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా ఎస్ హెచ్ జి మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శ్రీ మహాలక్ష్మి మిల్క్ పార్లర్ , కోమలి డిజిటల్ స్టూడియో, బుక్ స్టాల్,జిరాక్స్, ఇంటర్నెట్ సెట్ సెంటర్, సునిత ఎంబ్రాయిడరీ వర్క్స్, సారీ సెంటర్ , శ్రీ వెంకటేశ్వర కిరాణం జనరల్ స్టోర్ లను ప్రారంభించడంతో పాటు రాంసింగ్ తండా లో ఒక కోటి 10 లక్షల,శివ తండా లో ఒక కోటి 20 లక్షలతొ నిర్మించిన బిటి రోడ్లు, జాకారం గ్రామంలో 28.25 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన డైరీ ఫామ్ ను మంత్రి ప్రారంభించారు.అనంతరం జాకరం గ్రామం లో 28.25 లక్షల రూపాయల నిధులతో నిర్మించిన పాల శీతలీకరణ కేంద్రం భవనాన్ని,ములుగు కేంద్రంలో 6 కొట్ల అంచనతో ములుగు- బుద్దారం రహదారిలో కి.మీ. 0/0 నుండి 1/0 (ములుగు పట్టణములో) వరకు 4 వరుసల రహదారి నిర్మాణ పనులనుములుగు మండలం పులిగుండం గ్రామం లో పులిగుండం నుండి చింతకుంట వరకు 70 లక్షలతో నిర్మించిన బిటి రోడ్డునుజంగాలపల్లి - అంకన్న గూడెం రహదారి వెడల్పు చేయుట పనులనుప్రారంభించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో మంత్రి సీతక్క మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఇందిరా మహిళా శక్తి క్యాంట్లను మహిళా సంఘాల వారు ఏర్పాటు చేయడం కోసం రుణాలు మంజూరు చేసి ప్రారంభించడం జరిగిందని, జిల్లాలో 20 ఎకరాల స్థలంలో సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేసి మహిళలు ఒక అప్పగించడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వం వడ్డీ లేని రుణాలను తీసుకుంటున్న మహిళలు సకాలంలో అప్పు చెల్లించాలని, తిరిగి పెద్ద మొత్తంలో అప్పు కోరిన మంజూరు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. పలు రకాల వ్యాపారాలు చేసుకోవడానికి మహిళలకు డి ఆర్ డి ఏ అధికారులు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి సూచనలు సలహాలు ఇవ్వాలని, మహిళలు బాగుంటేనే గ్రామాలు సమాజం బాగుంటుందని అభిప్రాయపడ్డారు. రాజకీయాలకు అతీతంగా ములుగు జిల్లాలను అన్ని రంగాలలో అభివృద్ధి చేయడానికి అన్ని పార్టీల నాయకులు ముందుకు రావాలని, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుకు సాగుతున్నారని అన్నారు.ములుగు జిల్లాలో చాలా వేగంగా అభివృద్ధి చెందుతుందని సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ , మెడికల్ కాలేజీ కూడా తరగతులు ప్రారంభమవుతాయని పేర్కొన్నారు. ప్రతి ఒక్క మహిళ వచ్చిన అవకాశాన్ని ఉపయోగించుకోవాలని మన ప్రాంతంలో ఎలాంటి బిజినెస్ పెడితే అందరికీ ఉపయోగపడుతుందో అలాంటి వాటిని ఎంచుకోవాలని సూచించారు. అభవిష్యత్తులో మల్లంపల్లి ప్రాంతం ఎంతగానో అభివృద్ధి చెందుతుందని రేపు రాబోయే కాలంలో యూనివర్సిటీ కూడా వస్తుందిని , డాక్టర్లు మెడికల్ స్టూడెంట్స్ అందరు కూడా 10 కిలోమీటర్ల పరిధిలోనే ఉండడం జరుగుతుంది కాబట్టి వారికి కావలసిన అవసరాలు మన ప్రాంతంలోనే సౌకర్యవంతంగా లభ్యమవుతాయని పేర్కొన్నారు. జరగబోయే అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని మహిళలు వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆన్నారు.రాష్ట్రంలో పేదరిక నిర్మూలననే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు పోతున్నదని, ప్రభుత్వ కల్పిస్తున్న అవకాశాలను మహిళలు సద్వినియోగం చేసుకొని ముందుకు సాగాలని కోరారు. ములుగు జిల్లాలో ప్రతి గ్రామానికి బీటీ రోడ్డు వేయాలని ఉద్దేశంతో కోట్లాది రూపాయల నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించడం జరుగుతుందని, రానున్న రోజులలో ములుగు జిల్లా కేంద్రంలో మంగపేట మండల కేంద్రంలో నూతన బస్టాండ్ ఏర్పాటుకు శంకుస్థాపన చేస్తామని స్పష్టం చేశారు. నూతనంగా చేపట్టిన పనులను నాణ్యత పూర్తి చేయాలని, నాసిరకంగా పనులు చేస్తే సంబంధిత కాంట్రాక్టర్, అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లా కేంద్రంలో ఇప్పటికే గిరిజన యూనివర్సిటీ తరగతుల ప్రారంభం, మెడికల్ కళాశాల తరగతుల ప్రారంభం జరిగిందని, రానున్న రోజుల్లో నర్సింగ్ కళాశాల సైతం ఏర్పాటు కాబోతుందని అన్నారు. యునెస్కో గుర్తింపు పొందిన రామప్పను 100 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేయడానికి కేంద్ర ప్రభుత్వానికి విన్నవించడం జరిగిందని, రామప్ప సరస్సు మధ్యలో ఐలాండ్ ఏర్పాటు చేసి పర్యాటకులు ఆకట్టుకునే విధంగా పనులు పూర్తి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఇంచార్జ్ సంపత్ రావు, ఆర్డీఓ సత్య పాల్ రెడ్డి, ట్రైబల్ వెల్ఫేర్, ఆర్ అండ్ బి, పంచాయితి రాజ్ ఈఈలు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గణనాథుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

**-ఆలయ కమిటీ అధ్యక్షులు ఊట్ల పెద్దిరెడ్డి-స్వరూపరాణి దంపతులు...**





**తరంగాలు ప్రతినిధి/ వర్ధన్నపేట :**
విఘ్నాలను తొలగించే ఆది దేవుడు గణనాథుని ఆశీస్సులు గ్రామ ప్రజలందరిపై ఉండాలని దేవుణ్ణి వేడుకున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షులు ఊట్ల పెద్దిరెడ్డి స్వరూపరాణి దంపతులు అన్నారు.గురువారం వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి, శ్రీరామలింగేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన వినాయక మండపంలో ఆలయ కమిటీ అధ్యక్షులు ఊట్ల పెద్దిరెడ్డి స్వరూపరాణి దంపతుల ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ముందుగా ఊట్ల పెద్దిరెడ్డి స్వరూపరాణి దంపతులు గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మహిళలు, ప్రముఖులు,భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు,మాజీ ప్రజా ప్రతినిధులు,నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# క్రాంకర్స్ క్లబ్ యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



**తరంగాలు న్యూస్ -నర్సింహులపేట**
నర్సింహులపేట మండలంలోని రామన్నగూడెం గ్రామంలో క్రాంకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించి దాతల సహకారంతో సుమారు 300 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భారీగా భక్తులు హాజరయ్యారు. కాలనీవాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు ఎండి. మహబూబ్ ఖాన్,మండల బీసీ సెల్ అధ్యక్షులు గుండ గాని వెంకన్న గౌడ్, మాజీ సర్పంచ్ మేక యాకుబ్ రెడ్డి, కొండ్రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, యూత్ సభ్యులు ఉపేంద్ర చారి , నజీర్, మహేష్, నవీన్,సిఫియాన్, జంపయ్య తదితరులు పాల్గొన్నారు.

# 10 కిలోల వెండి పట్టివేత..



**తరంగాలు /వరంగల్ క్రైమ్ :**
తమిళనాడుకు చెందిన ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేయడంతో పాటు వారి వద్ద నుండి 10కిలోల వెండి కాళ్ళ పట్టీలను ఇంతే జారుగంజ్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.వరంగల్ ఏసీపీ నందిరామ్ తెలిపిన వివరాల ప్రకారం వరంగల్ రైల్వే స్టేషన్ ప్రాంతాల్లో సీఐ మచ్చ శివకుమార్ ఆధ్వర్యంలో ఎస్సై వెంకన్న ఇంటర్ సెప్టార్ సిబ్బంది సురేందర్ మల్లయ్య కలిసి రైల్వే స్టేషన్ దగ్గర రాత్రి సుమారు 7 గంటలకు వాహన తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో ముగ్గురు వ్యక్తులు అనుమానస్పదంగా ఒక నలుపు రంగు హ్యాండ్ బ్యాగ్ తో వెళుతుండగా వెంటనే సిబ్బంది ఆపి వారిని చెక్ చేయగా ఆ బ్యాగ్ లో సుమారు 10 కిలోల వెండి కాళ్ళ పట్టీలు ఉన్నాయి.ఎక్కడివి అని వారిని ప్రశ్నించగా ఆ వెండి పట్టిలను సిద్దిపేట నుండి తీసుకొస్తున్నారని చెప్పగా, దానికి సంబంధించిన ఏదైనా డాక్యుమెంట్స్ ఉన్నాయని అడగగా వారి దగ్గర దానికి సంబంధించి ఎటువంటి ఆధారాలు చూపెట్టకపోవడంతో ఇద్దరు పంచుల సమక్షంలో పంచనామ నిర్వహించి తమిళనాడు రాష్ట్రం సేలంకి చెందిన ముగ్గురు కన్నన్, మురుగేషన్,గోకుల్ సుమారు పది కిలోల వెండి పట్టీలను స్వాధీనపరచుకొని ఇంతే జారుగంజ్ పోలీస్ స్టేషన్ కి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుందని ఏసీపీ వరంగల్ నందిరామ్ తెలిపారు.

# భద్రకాళి దేవాలయంలో జరుగుతున్న అధికార దుర్వినియోగం

**-దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ కు ఫిర్యాదు**



**తరంగాలు/వరంగల్ జిల్లా ప్రతినిధి:**
వరంగల్ భద్రకాళి అమ్మవారి దేవాలయంలో ఈవో గా బాధ్యతలు నిర్వహిస్తున్న శేషు భారతి అధికార దుర్వినియోగం పట్ల విచారణ చేయాలని, ఈవో ను భద్రకాళి దేవాలయం నుండి బదిలీ చేయాలని వరంగల్ దేవాదాయ ధర్మాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ కు రాష్ట్రీయ హిందు పరిషత్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మండల భూపాల్, వరంగల్ జిల్లా అధ్యక్షులు మడిపల్లి నాగరాజుగౌడ్ లిఖిత పూర్వకంగా పిర్యాదు చేశారు. పిర్యాదులో పేర్కొన్న విషయం ప్రకారం, భద్రకాళి దేవస్థానం నందు భక్తులకు సరైన సౌకర్యాలు ఏర్పాటు చేయకపోవడం, భక్తులను దూషించడం పరిపాటిగా జరుగుతుంది అని, భక్తులు సమర్పించే కొబ్బరికాయలు కొట్టినానంతరం, టెండర్ దారుడు వాటి నుంచి వచ్చే నీటిని తిరిగి భక్తులకే అమ్ముతున్నారని, అమ్మవారికి భక్తులు వారి కోరికలను మానసికంగా అర్పిస్తూ, వారి కర్మలను టెంకాయ రూపకంగా సమర్పించడం జరుగుతుంది అని, అలాంటి నీటిని ఇతర భక్తులకు డబ్బులకు ఇవ్వడం అశుభంగా భావిస్తున్నాము. కావున టెండర్ దారునిపై శాఖ పరమైన చర్యలు తీసుకుంటూ వెంటనే టెండర్లు రద్దు చేయవలసిందిగా కోరుతూ, కొబ్బరికాయలు, పూలు అమ్మే టెండర్ దారుడు దేవాలయం నిర్ణయించిన రుసుము కంటే 200శాతం అధికంగా డబ్బులు వసూలు చేస్తున్నాడు అని, దీనిపై ఫిర్యాదు చేసినప్పటికీ భద్రకాళి ఈవో ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు అని పేర్కొన్నారు. అలాగేఅత్యంత ప్రధానమైన అంశం భద్రకాళి అమ్మవారికి భక్తులు సారే రూపకంగా అందించే చీరల్లో, అతి ఖరీదైనవి తక్కువ రేటు కోడ్ చేస్తూ, బయట అధిక రేట్లకు అమ్ముతూ, వారి అనుకూలమైన వ్యక్తులకు లెక్క పత్రం లేకుండా సమర్పిస్తున్నారు అని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఉచిత చెప్పుల స్టాండు వద్ద దేవాలయ ఉద్యోగుల్లోని ఒక వ్యక్తి మనుషులను పెట్టి చెప్పుల స్టాండ్ దగ్గర డబ్బులు వసూలు చేస్తూ, డబ్బులు ఇవ్వని వారిని దూషణలు చేస్తూ, కొన్ని సందర్భాల్లో దౌర్జన్యాలు చేస్తూ, భక్తులకు ఇబ్బందికరమైన వాతావరణాన్ని సృష్టిస్తున్నారు అని దీనిపై తగు విచారణ చేసి ఆ ఉద్యోగిపైన, శాఖ పరమైన చర్యలు తీసుకోవాల్సిందిగా కోరారు.కంటికి కనబడుతున్న మేరకే ఇన్ని అక్రమాలు జరుగుతూ ఉంటే, దేవాలయ ఆడిటింగ్ విషయంలో ఇంకెన్ని లోపాలు జరుగుతున్నాయో గమనించవలసిందిగా కోరారు.వెంటనే ఉన్నత స్థాయి కమిటీ వేసి తగు విచారణ చేయవలసిందిగా కోరారు.ఇలా పలు అంశాలలో జరుగుతున్న పొరపాట్లను, అక్రమాలను భద్రకాళి ఈవో దృష్టికి తీసుకు వచ్చినప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకుపోగా, వారికి అనుక్షణం సహకారం అందిస్తున్నారు.కావున ఈవో శేషు భారతి విధి నిర్వహణలో కూడా చాలా లోపాలు ఉన్నాయి కాబట్టి, వెంటనే శాఖపరమైన చర్యలు తీసుకుంటూ, భద్రకాళి దేవస్థానం నుండి మార్చవలసిందిగా కోరారు.తగు విచారణ చేసి తప్పు చేసిన ఉద్యోగులపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాల్సిందిగా, అలాగే టెండర్ దారులు దేవాలయ విధివిధానాలను ఉల్లంఘించినందున వెంటనే టెండర్లు క్యాన్సల్ చేసి కొత్త టెండర్దారులను పిలువవలసిందిగా వారు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఉచిత పార్కింగ్, ఉచిత పాదరక్షల స్టాండులను యధాతరంగా కొనసాగించవలసిందిగా కోరుతూ డిప్యూటీ కమిషనర్ కు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు చేసిన వారిలో రాష్ట్రీయ హిందు పరిషత్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మండల భూపాల్, వరంగల్ జిల్లా అధ్యక్షులు మడిపల్లి నాగరాజుగౌడ్, ఎన్. రాజు, సూరం రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి

**-అదనపు కలెక్టర్ డి.మధుసూదన్ నాయక్**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**
పెండింగ్ లో ఉన్న ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని అదనపు కలెక్టర్ డి.మధుసూదన్ నాయక్ సంబంధిత అధికారులను ఆదేశించారు.
గురువారం అదనపు కలెక్టర్ డి.మధుసూదన్ నాయక్ జిల్లాలోని ఎంపీడీవోలు, తహసిల్దారులతో పెండింగ్ ధరణి సమస్యలు,ఇతర క్లెయిమ్స్,మీసేవ సర్టిఫికెట్లు, కోర్టు కేసులు, పారిశుధ్య నిర్వహణ,ఇంటింటి జ్వరం సర్వే,తదితర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.మధుసూదన్ నాయక్ మాట్లాడుతూ, మండలాల వారీగా పెండింగ్ లో ఉన్న ధరణి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్య పరిష్కరించాలని, మీసేవ ద్వారా వివిధ సర్టిఫికెట్ల కోసం ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను పరిశీలించి సకాలంలో వాటిని పరిష్కరించాలని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. మండల పరిధిలో పెండింగ్ కోర్టు కేసుల వివరాలు తెలుసుకున్న అదనపు కలెక్టర్ వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై పలు సూచనలు చేశారు. మండలాల పరిధిలో జ్వరాలు వ్యాప్తి చెందకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని, అవసరమైన చోట ఇంటింటి సర్వే చేపట్టాలని అధికారులకు అదనపు కలెక్టర్ సూచించారు. స్లాట్, క్లెయిమ్స్ పెండింగ్ పై రివ్యూ నిర్వహించిన అదనపు కలెక్టర్ ,వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలను వివరించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి కే.రాం గోపాల్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి ఆశా లత ,జిల్లా పౌర సరఫరాల అధికారి చందన్ కుమార్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బెల్లంపల్లి ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక

**-గౌరవాధ్యక్షుడిగా షఫీ,అధ్యక్షుడిగా కారుకూరి సదానందం...**




**తరంగాలు /ఉమ్మడి అదిలాబాద్ జిల్లా ప్రతినిధి :**
బెల్లంపల్లి పట్టణంలోని టేకుల బస్తీ కార్యాలయంలో బెల్లంపల్లి ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ను క్లబ్ సభ్యులైన విలేకరుల సమక్షంలో గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.బెల్లంపల్లి ప్రెస్ క్లబ్ గౌరవాధ్యక్షుడిగా షఫీ ని ఎన్నుకున్నారు. బెల్లంపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడుగా కారుకూరి సదానందం,ప్రధాన కార్యదర్శులుగా షేక్.సుభాన్ పాష ,మనోజ్ కుమార్ పాండే తోపాటు కోశాధికారిగా నవీన్,ఉపాధ్యక్షులుగా ఐ.రమేష్,దండబోయిన భాస్కర్ లు సహాయ కార్యదర్శులుగా రాజశేఖర్, శ్రావణ్ కుమార్,ప్రచార కమిటీ కార్యదర్శిగా పవన్ కుమార్,కార్యవర్గ సభ్యులుగా ఎమ్. భాస్కర్, ఎండి. లతీఫ్ లను ఎన్నుకున్నారు. ఎంపికైన కార్యవర్గ కమిటీ సభ్యులతో ప్రమాణ స్వీకారం మహోత్సవం నిర్వహించిన అనంతరం ఎంపికైన కార్యవర్గ సభ్యులను శాలువాలతో సత్కరించి సన్మానించారు. ప్రెస్ క్లబ్ సభ్యుల సమిష్టి సహకారంతో ముందుకు సాగుతానని బెల్లంపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కే. సదానందం అన్నారు. క్లబ్ సభ్యుల సంక్షేమానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

# గణనాథునికి కుంకుమ పూజ నిర్వహణ



**తరంగాలు ప్రతినిధి/ జఫర్గడ్:**
గణపతి నవరాత్రులను పురస్కరించుకొని గురువారం స్థానిక ఆర్యవైశ్య మహిళలు పెద్ద ఎత్తున కుంకుమ పూజను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.స్థానిక ఆర్యవైశ్య సంఘం హాలులో నెలకొల్పబడిన వినాయక విగ్రహం వద్ద పూజలు నిర్వహించిన అనంతరం కుంకుమ పూజను నిర్వహించారు.మహిళలు సంప్రదాయకంగా నిర్వహించుకునే పూజలలో ప్రధాన మైన కుంకుమ పుజలో వాడబడే కుంకుమను దేవతలు శిరోభూషణంగా భావిస్తారని, తమ పసుపు కుంకుమలను చల్లగా చూస్తాడని మహిళలు నమ్ముతారు.అనంతరం ఈ పూజను శక్తి స్వరూపిణి అయిన పార్వతీదేవికి సమర్పించారు. నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రతిరోజు ఒక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు గందె సోమన్న తెలిపారు. ఈ కార్యక్రమంలో సుమారు 40 మంది మహిళలు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా గణేష్ నిమజ్జన వేడుకలు...



**తరంగాలు/ ఉమ్మడి అదిలాబాద్ జిల్లా ప్రతినిధి /** బెల్లంపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రతిష్టించిన గణపతిని గురువారం నిమజ్జనం చేశారు.ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి ఆదేశాల మేరకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుండి ఆటపాటలతో అంగరంగ వైభవంగా నిమజ్జననికి తరలి వెళ్లారు.గణేష్ నిమజ్జన వేడుకలలో మున్సిపల్ చైర్పర్సన్,మాజీ చైర్మన్లు ,ప్రజాప్రతినిధులు,మాజీ ఎంపిటిసి లు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు,యూత్ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు ప్రజలుతదితరులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ సీతారాం ఏచూరి మరణం కమ్యూనిస్టు ఉద్యమానికి తీరనిలోటు...



**తరంగాలు ప్రతినిధి/ వర్ధన్నపేట:** సిపిఎం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి మరణం ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమానికి తీరనిలోటు అని సిపిఎం పార్టీ అయినవోలు మండల కార్యదర్శి కాడబోయిన లింగయ్య అన్నారు.కామ్రేడ్ ఏచూరి విద్యార్థి దశ ఎస్ఎఫ్ఐ జాతీయ కార్యదర్శిగా ఆ తర్వాత సిపిఎం పార్టీ గా రాజ్యసభ సభ్యునిగా సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శిగా అనేక పదవి బాధ్యతలు చేపట్టి ప్రజల పక్షాన వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం శ్రమించిన వ్యక్తి కామ్రేడ్ సీతారాం ఏచూరి అని అన్నారు. ఏచూరి గారి మరణం ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమానికి వామపక్ష ఉద్యమానికి తీరని లోటు అని లింగయ్య అన్నారు.

# శ్రీ భద్రకాళి దేవాలయం హుండీ ఆదాయం రూ. 69,05,827/-



**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి** గురువారం శ్రీ భద్రకాళి దేవాలయం హుండి లెక్కింపు కార్యక్రమం నిర్వహించారు.హుండీ ఆదాయం రూపాయలు. 69,05,827/- ఆదాయం సమకూరింది.517 యూఎస్ఏ డాలర్లు,40 నేపాల్ రుపీస్,50 సౌత్ ఆఫ్రికా ర్యాంట్స్ లభించాయి. హుండీలో వెళ్లినటువంటి మిశ్రమ వెండి,బంగారం తిరిగి హుండీలో వేయనైనది. ఈ హుండీ లెక్కింపు కార్యక్రమానికి దేవాదాయశాఖ పరిశీలకులు సంజీవరెడ్డి పర్యవేక్షణలో నిర్వహించడం జరిగింది.శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర సేవా సమితి 80 మంది సభ్యులు పాల్గొన్నారనీ దేవాలయ కార్య నిర్వహణ అధికారి శేషు భారతి తెలిపారు.

# ఘనంగా మావోయిస్టు మాచర్ల ఏసోబు వర్ధంతి వేడుకలు

**- నివాళులర్పించిన స్టేషన్ ఘనపూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య...**



**తరంగాలు ప్రతినిధి/ జనగామ** హనుమకొండ జిల్లా కాజీపేట మండలం టేకులగూడెం గ్రామంలో కేంద్ర కమిటీ సభ్యుడు కేంద్ర మిలిటరీ ఇంచార్జ్ టేకులగూడెం ముద్దుబిడ్డ మాచర్ల ఏసోబు (అలియాస్ జగన్)దాదా రణదేవ్ దాదా వర్ధంతి సంతాప సభకు స్టేషన్ ఘనపూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య హాజరై పూలమాలవేసింది వాళ్ళ అర్పించారు.ఈ సందర్భంగా మంచాల ఎల్లయ్య మాట్లాడుతూమాచర్ల ఏసోబు (అలియాస్ జగన్)దాదా రణదేవ్ దాదా కేంద్ర కమిటీ సభ్యుడు కేంద్ర మిలిటరీ ఇంచార్జ్ మాచర్ల ఏసోబు (అలియాస్ జగన్)దాదా రణదేవ్ దాదా పాలేరు నుంచి 40 సంవత్సరాలు విప్లవ పార్టీలో కేంద్ర కమిటీ సభ్యుడిగా ఎదిగి దేశంలో ఉన్నటువంటి పేద ధనిక వాళ్లు సమానత్వంగా జీవించాలని పోరాడిన నాయకుడు రైతుల కోసం ఎన్నో రైతాంగ పోరాటం చేసిన నాయకుడు ఈరోజు మన మధ్యలో లేడు. అలాంటి గొప్ప నాయకునికి ఆశయాలు కొనసాగాలని అన్నారు.విప్లవ నాయకునికి విప్లవజోహార్లు అర్పిస్తూవారి ఆత్మకు శాంతి చేకూర్చాలని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసారు.వారి తో పాటు ప్రజా ప్రతినిధులు ముఖ్య నాయకులు,మాజీ మావోయిస్టు సభ్యులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ నిమజ్జనానికి పకడ్బంది ఏర్పాట్లు చేయండి...





**-వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద,సీపి అంబర్ కిషోర్ ఝా..**

**తరంగాలు ప్రతినిధి/వరంగల్ /** :గణేష్ నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, సీపి అంబర్ కిషోర్ ఝా, అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి సంబందిత అధికారులను ఆదేశించారు.జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో గురువారం రోజున గణపతి నిమజ్జన ఉత్సవాలను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిర్వహించుటకు గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వరంగల్ సీ.పి అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ భద్రత ఏర్పాట్లలో షిఫ్ట్ ల వారీగా విధులు కేటాయించి, బందోబస్తు ఏర్పాట్లను పటిష్టంగా ఏర్పాట్లు చేయడం జరుగుతుందని సీ.పి అన్నారు.ఈ సందర్భం గా కలెక్టర్ మాట్లాడుతూ ఇరిగేషన్, ఎలక్ట్రికల్, ఆర్ అండ్ బి, ఫిషరీస్, మునిసిపల్ అధికారులు సమన్వయం తో పనిచేస్తూ నిమజ్జన సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా అప్రమత్తంగా ఉండాలని, గణేష్ నిమజ్జనానికి ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా శానిటేషన్ తో పాటు తగినంత లైటింగ్, మంచినీటి సౌకర్యం, క్రేన్ ల ఏర్పాట్ల తో సిద్ధం గా ఉండాలన్నారు.సీపి అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ గణేశ్ నిమజ్జనం ప్రశాంతంగా జరిగే విధంగా చూడాలని, చెరువులలో నీటి మట్టం ఎక్కువగా ఉన్నందున గజ ఈతగాళ్లు అందుబాటు లో ఉంచుకోవాలని,అదేవిధంగా పోలీసులతోబందోబస్తు, విద్యుత్, నీటిపారుదల, అగ్నిమాపక శాఖల అధికారులు వారి పరిధి నుంచి తగు ఏర్పాట్లను చేయాలని కోరారు.నిమజ్జనం సందర్భంగా ఎలక్ట్రిసిటీకి సంబంధించిన ఏదైనా అపాయకరమైన సంఘటన లూజ్ వైరింగ్ ఉన్నట్లు గమనించినట్లయితే ప్రజలు ఈ టోల్ ఫ్రీ నెంబర్. 7901628362 కి కాల్ చేసి సంప్రదించాలని జిల్లా కలెక్టర్ అన్నారు. నిమజ్జనంలో ఏదైనా ఇబ్బందులు ఎదుర్కొన్నట్లయితే కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ నెంబర్ 9154252936 కి కాల్ చేయాలని ఈ సందర్భంగా వారు ప్రజలకు తెలిపారు.నిమజ్జనం సమయంలో పోలీసు వాళ్ళ నియమ నిబంధనలు పాటిస్తూ వారు సూచిన సూచనలు పాటించి ప్రశాంతంగా నిమజ్జనం జరిగేలా గణేష్ ఉత్సవ కమిటీ,భక్తులు, ప్రజలు సహకరించాలని జిల్లా కలెక్టర్ అన్నారు.ఈ కార్యక్రమంలో డిసిపి షేక్ సలీమ్,మున్సిపల్ అడిషనల్ కమిషనర్ రాజేందర్ రెడ్డి, ఆర్డీవో కృష్ణవేణి, రెవిన్యూ, పోలీస్, ఆర్అండ్ బి, ఇరిగేషన్, విద్యుత్, మత్స్యశాఖ, బల్దియా సంబంధిత శాఖల అధికారులు, కన్వీనర్ న్యాలకొండ బాస్కర్ రావు, శ్రీరామ్ వెలగందుల రాజు, ఉదయ్ కుమార్ డాక్టర్ సుతారి సతీష్ కె జైపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం వరద నష్టానికి కేంద్రం బృందం క్షేత్రస్థాయి పరిశీలన





**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** ఇటీవలి ఖమ్మం భారీ వర్షాలు, వరదల కారణంగా జరిగిన నష్టాన్ని క్షేత్ర స్థాయిలో పరిశీలనకు కేంద్ర బృందం గురువారం రెండో రోజు జిల్లాలో పర్యటించింది. జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ అడ్వైజర్ కల్నల్ కెపి. సింగ్ నేతృత్వంలో మహేష్ కుమార్, శాంతినాథ్ శివప్ప, ఎస్కె. కుష్వాహ, టి. నియాల్ కన్నన్, డా. శ్రీ శశివర్ధన్ రెడ్డి లతో కూడిన కేంద్ర బృందం ముగ్గురు చొప్పున రెండు బృందాలుగా జిల్లాలో పర్యటించింది. మొదటి బృందం ఖమ్మం రూరల్ మండలం పోలేపల్లి రాజీవ్ గృహకల్ప, ఖమ్మం నగరంలోని కాల్వఒడ్డు బొక్కలగడ్డ, ప్రకాష్ నగర్ మున్నేరు బ్రిడ్జి, మోతీనగర్ ప్రాంతాల్లో, రెండో బృందం ఖమ్మం రూరల్ మండలం దానవాయిగూడెం, తల్లంపాడు-తెల్దారుపల్లి, తనగంపాడు,నగరంలోని ప్రకాష్ నగర్ లలో పర్యటించి,భారీ వర్షాలు,వరదల కారణంగా జరిగిన నష్టాన్ని క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసింది.ముంపు ప్రాంతాల్లో తిరుగుతూ, మున్నేరు ఉధృతిని,ప్రవాహం ఏ మేరకు వచ్చింది,ప్రవాహం ఎంత సమయం మేర నిలిచింది,నష్ట వివరాలను ఫోటో ఎక్జిబిషన్ ద్వారా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ కేంద్ర బృందానికి వివరించారు.ఎం దెబ్బతిన్న ఇండ్లు,సర్వం కోల్పోయి కట్టుబట్టలతో మిగిలిన కుటుంబాలను కేంద్ర బృందం కలిసి,జరిగిన నష్టాన్ని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర గనులు,భూగర్భ ఖనిజాల శాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్ పర్యటించారు.భారీ వర్షాలు, వరదల విధ్వంసాన్ని క్షేత్ర స్థాయిలో పరిశీలించినట్లు,ఫోటో ఎక్జిబిషన్ ద్వారా ఆరోజు విలయాన్ని కళ్ళకు కట్టినట్లు అర్థం అవుతుందని,జరిగిన నష్టాన్ని కేంద్ర ప్రభుత్వానికి నివేదిక సమర్పించనున్నట్లు కేంద్ర బృందానికి నాయకత్వం వహించిన కల్నల్ కే.పి.సింగ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిలేష్ అగస్త్య,శిక్షణ సహాయ కలెక్టర్ మ్రిణాల్ శ్రేష్ఠ,ఆర్డీవోలు జి.గణేష్,రాజేందర్,వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గణపతి మండపాలను దర్శించుకున్న నాయిని

**-అన్నదాన కార్యక్రమాలను ప్రారంభించిన ఎమ్మెల్యే నాయిని,కార్పొరేటర్ జక్కుల**



**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి** గురువారం కాజీపేట పట్టణం, 62 వ డివిజన్ లో గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా స్వయంభు శ్రీ శ్వేతార్క మూలగణపతి దేవాలయంలో,ఘనంగా నిర్వహించిన విశిష్ట పూజా కార్యక్రమంలో పాల్గొని అనంతరం పెద్దలు, పలు యూత్ సభ్యుల ఆధ్వర్యంలో గణపతి మండపాలను దర్శించుకుని, ఘనంగా నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొని అన్నదాన కార్యక్రమాలను ప్రారంభోత్సవం చేసిన వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి జక్కుల రవీందర్ యాదవ్ 62 వ డివిజన్ కార్పొరేటర్, 63 వ డివిజన్ కార్పొరేటర్ విజయశ్రీ రజాలి,అనంతరం ముఖ్యఅతిథిగా పాల్గొన్న నాయకులకు ఘన సన్మానం చేసిన పెద్దలు,యూత్ సభ్యులు,కాలనీ వాసులు ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు సుంచు అశోక్,గుంటి కుమార్,ఎండి అంకుష్,ఆరూరి సాంబయ్య,సిరిల్ లారెన్స్,పసునూరి మనోహర్,రాజ్ కుమార్,టబ్బు,ఇప్ప శ్రీకాంత్, విజయ్,రాజులు,వీరేష్, కాజీపేటపట్టణ సీనియర్ నాయకులు, 62,63,47 డివిజన్ ల అధ్యక్షులు ఆంజనేయులు, సంతోష్,హజ్గర్,నీలక్క,శివరాం, రమేష్,కాయిత రాజు,సుధీర్,రామ్ కి,భాస్కర్,రామ్,రాజేష్, కొండ శివ,సాయి, 62వ డివిజన్, 63వ డివిజన్,47వ డివిజన్, నాయకులు కార్యకర్తలు,మహిళ నాయకురాలు, యూత్ కాంగ్రెస్ నాయకులు, భక్తులు,స్థానికులు, కాలనీవాసులు, యూత్ సభ్యులు, పాల్గొన్నారు.